ప్రజాశక్తి

Vol. 2, no. 79

(Mar. 25, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 79

(Mar. 25, 1947)

Bejavāḍa, 1947

Regd. No. 4486

6 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 25-3-47 మంగళవారం [సంచిక 79

కాంగ్రెస్-లీగ్ ప్రతిష్టంభన సూచనలు

న్యూఢిల్లీ, మార్చి 23

లాభాల పన్ను విషయంలో కాంగ్రెసు - లీగులకు ఏకీభావం కుదరలేదు. కుదిరే స్థితికి వచ్చిన సంధి చెడిపోయింది.

కేంద్రప్రభుత్వం కాబినెట్‌లాగా వ్యవహరించాలన్న కాంగ్రెసు వాంఛ అలాగే ఉంది.

ఈ విభేదాలవల్ల కొత్తవైస్రాయి కేంద్రప్రభుత్వాన్ని పునర్నిర్మిస్తాడన్న వదంతులు కూడ ఉన్నవి.

కొరియాలో అతివాద నాయకుల అరెస్టు

మార్చి 22

అమెరికా ఆక్రమణకిందవున్న దక్షిణ కొరియాలో అతివాదపక్షాల నాయకులను 30 మందిని మూకుమ్మడిగా అరెస్టు చేశారు. అమెరికా అధ్యక్షుడు నిర్ణయించిన కొత్త విధానాన్ని అనుసరించే ఈ అరెస్టులు జరిగాయని తెలుస్తుంది.

స్వేచ్ఛా స్వాతంత్ర్యాలులేనిది శాంతిలేదు

ఆశియా ప్రజల్లో ఐక్యతరావాలి

అఖిలాశియా మహాసభలో

నెహ్రూ ప్రారంభోపన్యాసం, సరోజినీదేవి అధ్యక్షత

న్యూఢిల్లీ, మార్చి 23

అఖిల ఆశియాదేశ మహాసభ ఈ రోజు సాయంత్రం ఢిల్లీ పురానా ఖిల్లాలో ప్రారంభమయింది. ముప్ఫై దేశాలనుండి 250 మంది ప్రతినిధులు, పదివేల మంది ప్రేక్షకులు సమావేశానికి వచ్చారు. ప్రత్యేకంగా నిర్మించిన పెండాల్ జనంతో క్రిక్కిరిసి పోయింది. జవహర్‌లాల్ నెహ్రూ సభను ప్రారంభించారు. శ్రీమతి సరోజనీదేవి అధ్యక్షత వహించింది.

నెహ్రూ సభనుప్రారంభిస్తూ ఇలా అన్నారు. "మనం చిరకాలంనుండి పశ్చిమదేశ ప్రభుత్వాలకు దరఖాస్తులు పెట్టుకుంటూ వచ్చాము. ఇప్పుడా కథ గతంలో కలిసిపోవాలి. మన కాళ్ళపై మనం నిలబడి. ఇతరులతో సహకారంచేయడమే మన ఉద్దేశం"

వివిధదేశ ప్రభుత్వాల అభినందన సందేశాలు సభలో చదివారు. వివిధదేశ ప్రతినిధి వర్గ నాయకులు మాట్లాడారు. సభ రేపు సాయంత్రము తిరిగి సమావేశమవుతుంది.

నెహ్రూ ప్రసంగం

పండితనెహ్రూ సభను ప్రారంభిస్తూ ఇలా ఉపన్యసించారు :

"మన మిప్పుడొక పరివర్తనదశలో ఉన్నాము. ఒక యుగంపోయింది. మరొక నూతన యుగం ఆరంభమవుతున్నది. ఎన్నాళ్ళో అణగిపడిఉన్న ఆశియా తిరిగి ప్రపంచ వ్యవహారాలలో ప్రాముఖ్యత వచ్చినది. ఈజిప్టుతో అతి సన్నిహితమైన ఈ ఆశియా ప్రపంచవిప్లవంలో ప్రధాన పాత్ర నిర్వహించింది. ఈ ఖండంలోనే సంస్కృతి ప్రారంభమైంది. ఇక్కడే మనుష్యమేధశ్శక్తి సత్యజిజ్ఞాసతో ప్రపంచానికి వెలుగుచూపింది. ఇలాంటిఖండం. యూరోపు సామ్రాజ్యవాదాలకు విహారరంగమైపోయింది.

"నేడు ఆశియాలో తిరిగి మార్పువచ్చింది. ఇతరదేశాలతో ఆశియా సమాన స్థానాన్ని అలంకరిస్తున్నది. ఇలాంటి సమయంలో మిమ్ములనందరిని ఆహ్వానించే అవకాశం కల్గినందుకు భారత ప్రజలు గర్వపడుతున్నారు. చరిత్ర సంఘటనల ప్రాబల్యం వల్లనే మనమందరమీనాడు సమావేశం కాగలిగాము.

"ఈ సభకు వివిధ ఆశియా దేశాల ప్రతినిధులు వచ్చేశారు. వారందరికి స్వాగత మిస్తున్నాము.

ఆశియాలో సామ్రాజ్యవాద పాలన

"ప్రస్తుతమిాడు సమావేశం కాగానే పాత కథలన్నీ జ్ఞాపకం వస్తున్నవి. కాని ఆశియా మహోన్నతస్థితిని తెలిపే అతిప్రాచీనగాథలు గాని, మనదేశాల దుస్థితిని తెలిపే ఇటీవల సంగతులుగాని నేనిప్పుడు వివరించను.

"రెండు వందల ఏండ్లుగా ఆశియాలో సామ్రాజ్యవాదం పెరిగింది. మరొకదేశపు భాలభాగం వలసదేశంగానో, వలసదేశ ప్రాయంగానో ఉంటూ వచ్చింది. యూరోపు ప్రభుత్వాలు ఆశియాపై పెత్తనంవహించడం వల్ల ఒక దేశానికి మరొకదేశానికి సంబంధం తగ్గిపోయింది. పొరుగు రాజ్యాలతో సన్నిహితంగాఉన్న భారతదేశంలో బ్రిటిష్‌పాలన ప్రారంభంకాగానే ఇతరదేశాల బాంధవ్యం తెగిపోయింది. ఆశియా దేశాల ఆర్థిక వ్యవస్థలు ఏదో ఒక సామ్రాజ్యవాదంతో ముడిపెట్టబడినవి. సభ్యతా విషయంలోకూడ యూరోపుతోనే సంబంధం ఎక్కువయింది.

"నేడీస్థితి పోయింది. పాత సామ్రాజ్యవాదులు శిథిలమవుతున్నవి. యూరోపు పెత్తనం పోతూనే మన దేశాలమధ్య ఏర్పడిన అడంకాలు విడిపోతాయి, పాత స్నేహం పునరుద్ధరింపబడుతుంది.

"ఈ సమావేశంలో నాయకులు, అనుచరులు అనే భేదం లేదు. మన మందరూ కలసి ప్రయత్నించాలి. భారతదేశం ప్రకృతి సిద్ధంగా కీలకస్థానంలోఉన్నది. భారతదేశం తొలినుండి ప్రాచ్య పశ్చిమ సభ్యతలకు కూడలిగా ఉన్నది. ఇక్కడే సభ్యతకూడ ఇతర దేశాలకు వ్యాపించింది.

ఏ దేశంమీదా విద్వేషంలేదు

"మనమిక్కడ సమావేశం కావడంలో ఏ దేశంమీదగాని, ఏ ఖండంమీదగాని వ్యతిరేక బుద్ధితో కాదు. యూరోపు అమెరికాలపై దెబ్బతీసేందుకు బయలుదేరిన విశాలాశియా ఉద్యమమని ఈ సభనుగూర్చి కొందరు అనుమానించారు. మనం కేవలం ప్రపంచములో శాంతి సామరస్యాలు ఏర్పరచాలనే చూస్తున్నాం గాని ఎవ్వరిపైనా కత్తి కట్టడం లేదు.

"మన మిన్నాళ్ళు యూరోపు దేశాలకు దరఖాస్తుదారులుగా వున్నాము. ఆ కథ యిప్పుడు గతంలో కలిసిపోవాలి. మన కాళ్ళపై మనం నిలిచి ఇతరులతో సహకారం చెయ్యాలి. ఇతరుల చేతి కీలుబొమ్మలుగా వుండరాదు.

ఇతరులచేతి కీలుబొమ్మలుకారాదు

"ఆశియాదేశాలికమీద ఇతరుల చేతి కీలుబొమ్మలుగా పనిచేయరాదు; మనదేశాలకు స్వతంత్ర విధానాలుండాలి. అమెరికా యూరోపులు, మానవాభ్యుదయానికి చాల తోడ్పడినవి. కాని అందుతోపాటు వారు మనలను ఎన్నో యుద్ధాలలోకి యీడ్చారు. దారుణ సంగ్రామం గడచీ గడవకముందే మరొక యుద్ధం అంటున్నారు. ఈ అటం శక్తియుగంలో శాంతి రక్షణకు మనం పని చెయ్యాలి. నేడు వివిధ దేశాలలో తగాదాలున్నవి. మన అంతరంగిక బాధలు మనకున్నవి. కాని ఏమైనా ఆశియా దృక్పథం శాంతివంతమైనది.

"అన్నిదేశాలు ఏనాడు స్వతంత్రం అవుతాయో, ఏనాడు అన్నిచోట్లనున్న మానవులు స్వతంత్రం. సౌఖ్యం. సమానావకాశాలు కలిగి ఉంటారో అప్పుడే శాంతిఅనేది ఏర్పడుతుంది. కాబట్టి శాంతిస్వతంత్రాలు రాజకీయ, ఆర్థిక దృష్టులతో చూడాలి.

"మనదేశాలు చాల వెనకబడి ఉన్నవి. జీవిత ప్రమాణంచాలనిస్థితిలో ఉన్నది. ఈ ఆర్థిక సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలి. లేకుంటే విపరీతమైన సంక్షోభం. వినాశస్థితి మనలను ముంచివేస్తుంది.

"కాబట్టి మనరాజకీయ, సాంఘిక, ఆర్థిక వ్యవస్థలను సామాన్య మానవుని భారాలను తొలగించేవిగా, అతని అభివృద్ధికి సంపూర్ణ అవకాశం కలిగించేవిగా మనం తయారు చెయ్యాలి.

"నేడు 'ఏక ప్రపంచం' అనే ఆదర్శం, ప్రపంచ సమాఖ్యనిర్మాణం అవసరమని పిస్తున్నది. ఈ ఆశయానికై మనం కృషి చేయాలి. కాబట్టి మిత్రరాజ్యసమితిని బల పరుస్తున్నాము. ఆ ఆశయానికి ఆశియాఅంతా కలిసి పనిచెయ్యాలి.

సమావేశ కార్యక్రమం

"ఆశియాదేశాలను ఒకచోట చేర్చడానికే ఈ సభ సమావేశమయింది. ఇలా సమావేశం కావడంలోనే మనం కొంతవరకు చరితార్థులమయ్యాము. మనందరకు సంబంధించిన వివిధ సమస్యలను చర్చించేందుకు ఈ మహాసభ కమిటీలుగా వేరుపడుతుంది. ఆ యా దేశాల అంతరంగిక సమస్యలను ఈ సభ చర్చించదు. అలాంటివి అవసరమే అయినా ఎక్కువ వివాదాలకు కారణమవుతుంది. ఈ సమావేశంలో ఒక శాశ్వత ఆశియా సంస్థ ఏర్పడగలదని ఆశిస్తున్నాము. అలాగే ఆశియా విషయపరిజ్ఞానానికొక పాఠశాల ఏర్పడవచ్చును. ఏమేమిచేయాలో మీరేచర్చించి నిర్ణయించాలి. కాబట్టి ఇవన్నీటినీ నేను వివరించను.

"సంకుచిత జాతీయ భావాలకు తావీరాదు. జాతీయతకు తగిన స్థానమున్నది. కాని అది దురహంకారపూరితమై అంతర్జాతీయ అభివృద్ధికి ఆటంకం కారాదు. ఆశియా యూరపు అమెరికా ఖండాలతో స్నేహంగా ఉంటుంది. ఆఫ్రికాలోని బాధిత సోదరుల యెడల మనకొక ప్రత్యేక బాధ్యత ఉన్నది. కాబట్టి మనం ఊహించే స్వతంత్రం ఒక ప్రత్యేక ప్రజలకు చెందినదికాదు.

"ఆశియా దేశాలన్నీ నేడొక విషమపరీక్ష ఎదుర్కొంటున్నది. భారత దేశంలోను, తగాదాలు బాధలు కనిపిస్తున్నవి. ఇవన్నీ పరివర్తనయుగంలోతప్పనిసరి అవుతున్నవి. ఆశియా ప్రజలలో మహత్తర చైతన్యం కలిగింది. మనం కలలుగనే నూతన ఆశియా నిర్మాణానికి వీని నుపయోగించుకోవాలి. ఈ నూతన శక్తులపై మనం విశ్వాసముంచి పనిచెయ్యాలి."

విప్లవంతర్వాత-సోవియట్ ఆశియాలో నూతనజీవితం

వివిధదేశ ప్రతినిధుల ప్రసంగాలు

న్యూఢిల్లీ, మార్చి 23

ఆశియా మహాసభలో పదిదేశాల ప్రతినిధివర్గ నాయకులు, ఆశియా మహాసభ ఏర్పాటును ఆమోదిస్తూ మాట్లాడారు. ఆయా దేశాలను వర్ణక్రమానుసారం పిలువగా ప్రతినిధివర్గ నాయకులు సభలో ఉపన్యసించారు.

ఆఫ్ఘన్ ప్రతినిధివర్గ నాయకుడు అబ్దుల్ మజీద్ ఖాన్ ఇలా అన్నారు : "మనం జీవించాలనే అనుకుంటే మనం కలిసే జీవించాలి. వివిధ దేశాలలో ప్రతి సంవత్సరమూ ఇలాంటి సభలు జరిపితే అంతర్జాతీయ సభ్యత పెంపొందుతుంది. భారత ఆఫ్ఘన్ ప్రజల సభ్యతా సంబంధం అతి ప్రాచీనమైనది. ఈ సమావేశం చరితార్థం కాగలదని మేము ఆశిస్తున్నాము."

విప్లవంతర్వాత ఆర్మీనియా అభివృద్ధి

ఆర్మీనియా (సోవియట్) ప్రతినిధివర్గ నాయకుడు ఇలా మాట్లాడాడు : "ఆశియా దేశాలలో మా దేశం ఆశ్చర్యద్భుతమైన మహోద్యమాన్ని చవిచూచింది. మా ప్రజలు సోవియట్ యూనియన్‌లో చేరే వరకు చాల వెనుకబడి ఉన్నారు. ఆతర్వాత మా కష్ట సమయం శాశ్వతంగా అంతమయిపోయింది.

"ఆశియా ప్రజలలోనూ, ప్రపంచ ప్రజలలోనూ సద్భావ సహచర్యలను ఏర్పరచడం కోసం మేము మీతో సహకరించాలని వాంఛిస్తున్నాము.

ఆర్థిక స్వతంత్రం కావాలి

అజెర్బయిజాన్ సోవియట్ ప్రతినిధి ఇలా అన్నారు :

"ఆశియా ప్రజలు స్వతంత్రాన్ని వాంఛిస్తున్నారు. తాము ఇతరులతో సమానంగా అభివృద్ధి చెందాలని కోరుతున్నారు. ఆర్థికాభివృద్ధిలేనిది ఏదేశమూ స్వతంత్రం కాలేదు.

"రష్యా విప్లవం వరకు మా దేశం చాల వెనకబడి వుంది. నేడు మా దేశం సమృద్ధమైన పారిశ్రామిక దేశమైంది. విశ్వవిద్యాలయాలు, పరిశోధనలు విశేషంగా మా దేశములో ఏర్పడినవి. వీనితోబాటు మా దేశ సభ్యత అభివృద్ధి చెందింది.

"ఈ సమావేశం వివిధ ఆశియా ప్రజల మైత్రికి కారణం కాగలదని ఆశిస్తున్నాము"

బర్మా ప్రతినిధి అంగ్‌సాన్ సందేశాన్ని చదివాడు :

"ఆశియా ప్రజాస్వతంత్రానికి అందరూ ఏకమై ఆటంకాలను ఎదుర్కోవాలని అందులో వుంది.

తర్వాత సిలోన్ ప్రతినిధివర్గ నాయకుడు బండారనాయకే ఉపన్యసించారు. 'ఆశియా అనైక్యతతో, దాస్యంతో కుములుతున్నన్ని నాళ్ళు ప్రపంచానికి అభివృద్ధి ఆశలేదు. మన దేశాలలో ఐక్యతకు మనం సంపూర్ణంగా ప్రయత్నించాలి' అని ఆయన కోరాడు.

చైనా ప్రతినిధి చెంగ్ టిన్ ఫున్ ఇలా అన్నారు. "సమావేశం ప్రపంచానికి ఆశియాకు వంతెనగా పనిచేయాలి. మనం ఆశియా సరిహద్దులకు సంబంధించే కాక ప్రపంచాన్ని గూర్చి ఆలోచించాలి.

"ఆశియాలో అరుణోదయ మయింది. మనందరం సహకారంతో మన సాంప్రదాయాన్ని నిలబెట్టుకుందాం. మన అస్తిత్వం మన ఐక్యతమీదనే ఆధారపడి ఉంది."

తర్వాత సభను రేపటికి వాయిదావేశారు.

సరోజినీదేవి ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 23

ఆశియాదేశ మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీమతి సరోజినీదేవి ఇలా ఉపన్యసించింది:

"మీకు నేను స్వాగత మిస్తున్నాను. ఆశియా పరస్పర విరుద్ధ దేశాలన్నీ మిత్రదేశాలతో వర్ధిల్లాలి. మన మందరం కలిసి ఆశియా ప్రజలకందరికీ ఒక [illegible] కను తయారుచెయ్యాలి. మీరు [illegible] నుండిలేచి మృత్యుంజయులు కావాలని [illegible] తున్నాము.

"చావులేదు, పుట్టుకలేదు. కేవలం [illegible] వ్యం క్రమక్రమంగా ఉన్నత [illegible] వేపు అభివృద్ధి చెందుతూంటుంది [illegible] మాతండ్రి చెప్పారు. అదేభారతదేశ చరిత్రలోను, ఆశియా చరిత్రలోను కనిపిస్తుంది. మీరు ఏ భాషకు, మతానికి చెందినవ్వారైనా జనన మరణాలు లేనివారు కావాలని కోరుతున్నాను. మనం ఉన్నత భూముల్లోనికి క్రమంగా పోవాలని ప్రయత్నిస్తున్నాము. మనలను ఎవ్వరూ ఆపలేరు.

ఆశియా ఐక్యత కావాలి

"ఆశియా ప్రజల ఐక్యతకై మనం ప్రతిజ్ఞ తీసుకోవాలి. నేడు శిథిల దశలో వున్న ప్రపంచ బాధలను, విషాదాలను, అశాంతిని పీడనను వదిలించుకొనేట్టు చూడాలి. మన ఆశయం శాంతి. అది వినాశంలో వచ్చే శాంతి కాదు; లొంగిపోవడంలో ఉన్న శాంతి కాదు; ఉన్నత స్థాయికి కొనిపోయే సమర్థ మానవశక్తి కోరే శాంతి అది.

"మహాత్మాగాంధీ మనకు ద్వేష క్రోధ రహితమై ప్రపంచం ప్రేమపూర్ణంకావాలన్నాడు. అది కొత్త సందేశంకాదు. అదే ఆశియా ప్రాచీనకాలపు సందేశం. మనలో ఎన్ని ఆచార వ్యవహారాల్లో భేదాలున్నా ఆశియా హృదయాన్ని విభజించలేము. మన విభిన్నతలోనే ఆశియా ప్రజల ఐక్యత ఉద్భవించింది.

"వివిధ సంస్కృతుల విభిన్నత, విభిన్న సంస్కృతుల సంఘర్షణ నిజమైన సజీవ సమైక్యతను కల్పిస్తుంది. దానినే నేను, నెహ్రూ, గాంధీజీ కోరుతున్నాము. దానినే మా ప్రజలు వాంఛిస్తున్నారు."

మనం పోరాడుతూ వుంటే బ్రిటన్ వెళ్ళిపోయినా పరాధీనత తప్పదు

పాట్నా, మార్చి 23

నేటిసాయంకాలం బంకీపూర్ మైదానంలో గాంధీజీ ప్రార్థనానంతరోపన్యాసంలో ఇల్లాగ చెప్పారు :

"మిలిటరీ వచ్చాక నంజాలు శాంతంగా వుందని ఒక మిత్రుడు నాకు వ్రాసారు. అది శాంతికాదు; శ్మశానశాంతి. ప్రజలు ముందు పోరాటానికి సిద్ధం అవుతున్నారన్నమాట. రెండు పక్షాలుగాని, ఒక్క పక్షంగానిఅహింసా విధానాన్ని అవలంబించ గలిగితేనే నిజమైన శాంతి ఏర్పడుతుంది.

"బ్రిటిష్‌వాళ్ళు పోవడంతో స్వతంత్రం వస్తుందను కుంటున్నారు. బ్రిటిష్ వాళ్ళు పోవడం తథ్యమేగాని, మనం ఇల్లాగలో రాడు కొంటుంటే మరొకడు వచ్చికూర్చుంటాడు. ప్రపంచంలో అందరినీ అయుధాలతో జయించగలమన్నది అడియాస."

కొత్త వైస్రాయి

న్యూఢిల్లీ, మార్చి 24

కొత్త వైస్రాయి లార్డు మౌంట్‌బాటన్ ఈ రోజు అధికారాన్ని స్వీకరించారు.

ప్రజాశక్తి
1947 మార్చి 25 : మంగళవారం

ప్రకాశం మంత్రివర్గం పతనం
కొత్త మంత్రులకు గుణపాఠం

సామ్రాజ్యవాద వ్యతిరేకత
కాంగ్రెసు మంత్రుల హయాంలో నేరమైంది

డిటెన్యూలపై చేసిన ఆరోపణలు స్వాతంత్ర్యోద్యమానికి సిగ్గుచేటు
పి. సి. జోషి

బొంబాయి, మార్చి 22

అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కామ్రేడ్ పి. సి. జోషీ ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు :

"1940లో బ్రిటిష్‌గవర్నరు విశాఖపట్నం వచ్చినప్పుడు విద్యార్థుల ఆపమ్మతి ప్రదర్శనము నడిపాడనీ, 'గవర్నరూ వెళ్ళిపో' అనే నినాదాలు ఆ ప్రదర్శనంలో ఇవ్వబడ్డాయనీ కామ్రేడ్ జె. వి. కె. వల్లభరావుపై ...

ప్రజలకు వారి విడుదల అవసరం

నూతన కాంగ్రెస్ మంత్రులు
పాత మంత్రివర్గంనుంచి ఒక్కరుమాత్రమే

మద్రాస్, మార్చి 23

మద్రాసు ఎసెంబ్లీ కాంగ్రెసు పార్టీ నాయకుడు ఓమాండూరి రామస్వామి రెడ్డియార్ గారు మద్రాస్‌గవర్నరును కలుసుకొని మంత్రివర్గంలో ఎనిమిది మంది పేర్లను ఇచ్చారు. వారు నేడుగవర్నరు యెదుట రాజభక్తిప్రమాణము తీసుకొన్నారు. తాత్కాలికంగా వారు ఈ దిగువశాఖలను నిర్వహిస్తారు.

ఓమాండూరి రామస్వామి రెడ్డియార్: ...

కానివారు. ఆయన త్వరలోనే శాసనసభ ఎన్నికలు జరిపేటట్లు ఏర్పాటుచేస్తామని ఆయన చెప్పారు.

తర్వాత నూతన ప్రధాని ఈ దిగువ ప్రకటన చేశారు.

"మనం చాలా క్లిష్టదశలో వున్నాం. మా మంత్రివర్గానికి ప్రజలు 'తోడ్పడాలి. ప్రజా సామాన్యానికి, విద్యాధికులకు, వ్యాపారులకు, పత్రికలకు నా విజ్ఞప్తి ఇదే మా ప్రయత్నాలకు ..."

కాంగ్రెసు ప్రజాశికను అమలుజరిపితేనే

ఎన్నుకొన్న గౌరవం

... ఎవరిని తీసుకొనేదీ, ఎప్పుడు తీసుకొనేదీ చెప్పలేమని నూతన ప్రధాని ప్రభుత్వ భవనం నుంచి వస్తూ విలేఖరులకు చెప్పారు. ప్రమాణం తీసుకొన్న మంత్రులలో ఒక్క సుబ్బరాయన్ మాత్రమే శాసనసభ్యులు ...

... వృద్ధికొరకై మంత్రి మండలి చేసే కార్యక్రమాన్ని ప్రజలు బలపరచాలని కోరారు. నూతన మంత్రివర్గం కాంగ్రెసు ప్రణాళికను అమలుజరపగలిగినప్పుడే నూతన నాయకుని ఎన్నిక సఫలం అవుతుందని అన్నారు.

పాకిస్తాన్ ప్రాతిపదికపైనే సమాధానం ఏర్పడాలి
ఏకకేంద్రం సాధ్యంకాదు
జనాబ్ జిన్నా 'పాకిస్తాన్ దిన' సందేశం

బొంబాయి, మార్చి 22

ముస్లింలీగు అధ్యక్షుడు జనాబ్ జిన్నా పాకిస్తాన్ దినోత్సవ సందర్భంలో ఈక్రింది సందేశం ఇచ్చారు :

1940 మార్చి 23 తేదీనాడే లీగు లాంఛనంగా పాకిస్తాన్ స్థాపనే తన ఆశయమని ప్రకటించింది. ఆ ఆశయంకోసం మన పోరాటం ఏడుపుగానడుస్తున్నది. లీగు ప్రతి ఏటా మరింత శక్తిసంపన్నమవుతున్నది.

"నేడు భారత పరిస్థితి శాంతంగాలేదు. ఎక్కడ జూచినా అందోళన, ఆవేశం కనిపిస్తున్నది. కాబట్టి మనమీదినోత్సవాన్ని శాంతియుతంగా జరపాలి.

"పాకిస్తాన్ ఒక్కటే భారత రాజ్యాంగ సమస్యను పరిష్కరించగలదు. అప్పుడే అందరికీ స్వతంత్ర సౌభాగ్యాలు చేకూరగలవు. హిందూ ఇండియాకు, ముస్లిం ఇండియాకు కూడ స్వేచ్ఛా స్వతంత్రాలు ఏర్పడగలవు.

"అఖండ భారతదేశమంటే బ్రిటిష్ సామ్రాజ్యంపోయి, ముస్లిములపై హిందూ సామ్రాజ్యం వస్తుందనిమాత్రమే అర్థం, కేంద్ర ప్రభుత్వం ఏర్పడి ముస్లిములను పైనా ... విడుదలను సాధించాలి. సమయం చేయి మించకపూర్వమే కాంగ్రెసువాదులు పూను ...

... రిటీగా చేయాలనుకోవడం వినాశానికి దారి తీస్తుంది.

"సమాధానానికి మార్గం ఒక్క పాకిస్తాన్ మాత్రమే. ఆ ప్రాతిపదికపై సమాధానం ఏర్పడుతుందని ఆశిస్తున్నాము.

"ఇలాంటి విషమదశలో మనం ఐక్యతతో మెలగాలి. ఏ ప్రమాదాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధపడాలి. మనపోరాటాన్ని సాగించాలి. పాకిస్తాన్ సాధించాలి. ముస్లిములలో ఎన్నివిభేదాలున్నా ఏకంగా నిలబడాలి."

రాష్ట్రాలకే అధికారాన్ని లీగు కోరుతుందట

న్యూఢిల్లీ, మార్చి 22

జిన్నాగారిక్కడికి వెళ్లబుదులో రానున్నారు. ఒకలీగునాయకుడిలా అన్నారు.

"కేంద్ర ప్రభుత్వానికి అధికారులను ఎక్కువ చేయాలనే కాంగ్రెస్ కోరికను లీగు ప్రతిఘటిస్తుంది. పాకిస్తాన్ ప్రాంతంలోని రాష్ట్రాలకు సంపూర్ణ స్వతంత్రాధికారాలను లీగు కోరుతుంది, నేడున్న కేంద్ర ప్రభుత్వం ...

కృష్ణాజిల్లా యువజన మహాసభ

మన స్వాతంత్ర్య పోరాటానికి ప్రపంచయువకుల సానుభూతి
ప్రపంచ యువజన ప్రతినిధుల సందేశం

చినఓగిరాల, మార్చి 21

"సోవియట్ యువకులు, మీ స్వాతంత్ర్య పోరాటానికి సానుభూతి చూపుతున్నారు. స్వతంత్ర భారతదేశంకోసం నిరీక్షిస్తున్నారు. యువకులతోపాటు భారత యువతి ...

ఈ నెల 17 మంచి 20 వ తేదీవరకూ చినఓగిరాలలో జరిగిన కృష్ణాజిల్లా యువజన మహాసభకు, ప్రపంచ యువజన ప్రతినిధులు హాజరై, ప్రపంచ యువజనులతరపున మన స్వాతంత్ర్య పోరాటానికి సానుభూతి సహా ...

లేఖలు

గుంటూరు హరిజన హాస్టల్ దుస్థితి

మా హాస్టల్‌నందు 26 మంది విద్యార్థులున్నారు. అందు 12 గురు కళాశాల విద్యార్థులు. మిగిలినవారు హైస్కూలులకు సంబంధించినవారు. బి. యె. మొదలు 1 వ ఫారము వరకు వున్నారు.

...

గుంటూరు 10-3-47 } హరిజనహాస్టల్ విద్యార్థులు

నందిగామ హైస్కూల్లో టీచర్ల కొరత

నందిగామ, మార్చి 14

...

విశాఖజిల్లా నాయకులపై సెక్యూరిటీ కేసు

సోంపేట, మార్చి 19

ఉత్తర విశాఖజిల్లాలో శ్రీ బెందాళం, గవరయ్య, శ్రీ గానుగల తరుణాచారి శ్రీ మార్పు పద్మనాభం, శ్రీ బత్తిన కామరాజు వగయిరా 14 మంది రైతు నాయకులు అరెస్టు చేయబడిన విషయం యిదివరకే ప్రకటించబడింది. ఇప్పటికి అరెస్టు చేయబడినవారి సంఖ్య 19 వరకూ పెరిగినట్లు తెలుస్తోంది. ...

రాష్ట్రమంతటా బ్రహ్మాండంగా కనీసకోర్కెల దినోత్సవం
రాజమండ్రిలో 8 వేల కార్మికుల హర్తాళ్

రాజమండ్రి, మార్చి 19

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆదేశానుసారం రాజమండ్రిలో కార్మిక కనీస కోర్కెల దినోత్సవం బ్రహ్మాండంగా జరిగింది. ...

పెడనలో హర్తాళ్

25 వేల కోలారు కార్మికుల సమ్మె

పాండుచెరిలో పాతిక వేలమందిసభ

మద్రాసులో 13 వేలమంది సమ్మె

పలుచోట్ల సభలు ఊరేగింపులు సమ్మెలు

చిలకలూరిపేటలో గంటసేపు పనులు మానారు

చిలకలూరిపేట, మార్చి 18

...

ప్రభుత్వయంత్రంలోని అవినీతికి విద్యార్థులపై దారుణశిక్ష
స్కూలుఫైనల్ పరీక్షలమార్పుపై. విద్యార్థి ఫెడరేషన్ ప్రకటన

బెజవాడ, మార్చి 23

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ పీంమాచనేని మధుసూదనరావు గారు ఇలా వ్రాస్తున్నారు :

...

యస్. యస్. యల్. సి పునః పరీక్షలు
ఏప్రిల్ 21

మద్రాసు, మార్చి ...

రాజోలు తాలూకా యువజన కార్యకర్తల సమావేశం
మార్చి 26న అంతర్వేదిపాలెంలో

రొంపేరు రైతు మహాసభ
బాపట్లలో మార్చి 26 న

ఏలూరు యజమానుల మొండితనం

సమ్మె పరిష్కారానికి అవరోధాలు

ఏలూరు, మార్చి 21

ఏలూరు జ్యూట్ కార్మికులు 900 మంది 5 రోజులనుంచి శాంతియుతంగా సమ్మె చేస్తున్నారు. అందుకి ఆర్. డి. ఓ. గారి మధ్యవర్తిత్వంవల్ల, అదనంగా కరువుభత్యం క్రింద నెల 1కి రు. 4-10-0 యివ్వటానికి యజమానులు అంగీకరించారు.

కార్మికుల సమస్యపై అర్బిట్రేషను పెట్టామని, కార్మికులు బేషరతుగా పనిలోకి దిగాల్సిందని, లేబరు కమీషనర్ యూనియన్‌కు తెలియజేశారు.

ఈ అవకాశాన్ని పురస్కరించుకొని యజమానులు క్రితం వాగ్దానంచేసిన అదనపు కరువుభత్యం రు. 4-10-0 ను ఉపసంహరించుకొని, అర్బిట్రేషను తీర్పు వచ్చేవరకు కార్మికులు పంగిరి ఎత్తుకోమని చెబ్తున్నారు.

కార్మికులు ఐక్యతతో, తమ న్యాయమైన కోర్కెలు పొందేందుకు పట్టుదలతో సమ్మె సాగిస్తున్నారు. ప్రజలు కార్మికులకు విరివిగా విరాళాలు, ఆహారపదార్థాలు యిచ్చి సహాయం చేస్తున్నారు.

ఏలూరు పైస్థానికదళంవారు రు. 43 లు, శ్రీ మతీవి.జి.బ్రాంచి వెపుతూ వసూళ్ళు బియ్యం 10 శేర్లు, శోళ్ళ కార్మికులు రు 60 లు, దోసుమూరు రైతులు రు. 10 లు. చాటపర్రు గ్రామం రు. 5 లు, టి.యమ్ చౌదరి రు. 15లు పిడిదేవపు కార్మికుల వాగ్దానం రు 25 లు.

విరాళాలు యిచ్చిన అందరికి వందనములు అర్పిస్తున్నాము. కె. బాపిరాజు సెక్రటరీ, జ్యూట్ వర్కర్సు యూనియన్, ఏలూరు.

సమ్మె విచ్ఛిన్నానికే నిషేధాజ్ఞపొడిగింపు

ఏలూరు, మార్చి 20

పశ్చిమ గోదావరిజిల్లా ట్రేడ్‌యూనియన్ కార్యదర్శి, ఆ. రా. ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు జనరల్ కౌన్సిల్ సభ్యులు, క్రింది ప్రకటన చేస్తున్నారు.

ఏలూరులో మార్చి 16 వ తేదీతో పూర్తి అయిన నిషేధాజ్ఞను, మరల మార్చి 18 వ తేదీనే ప్రయోగించుటలో పోలీసు అధికారులకు ప్రత్యేక కారణాలు లేకపోలేదు.

నిషేధాజ్ఞను పొడిగించుటకు ప్రధాన కారణం, నేడు 17 రోజుల నుండి జరుగుచున్న 900 మంది జూట్ కార్మికుల సమ్మెను, 2 నెలలనుండి జరుగుచున్న ఆయిల్ మిల్ కార్మికుల సమ్మెను భగ్నమొనర్చి, యజమానులను సంతృప్తి పరచుటయే. నేడు యీ నిషేధాజ్ఞలను అండగా చూచుకొనే జూట్ మిల్లు యజమానులు, 900 మంది కార్మికుల కోర్కెలను అంగీకరించకుండా మొండిపట్టు పట్టుకొని కూర్చున్నారు.

కాంగ్రెసు మంత్రివర్గంవారి గుడ్డి కమ్యూనిస్టు వ్యతిరేకత నేడు ఆచరణలో సమ్మె చేయుచున్న కార్మికుల పొట్టలను కొట్టుతూ వున్నది. జీవితావసర వస్తువుల కొరకత బాధలు పడుచున్న దీన ప్రజాసామాన్యము గొంతులను మరింత పిస్తోంది.

కనీస పౌరసత్వ హక్కులను, కార్మికుల సమ్మె హక్కులను మంటగలిపే యీ ఆర్డినెన్సును, యీ నిషేధాజ్ఞను వెంటనే రద్దు చేయవలసిందిగా ఆందోళన చేయవలసిందని సోదర కార్మిక సంఘాలను కోరుతున్నాను.

ఆదవాని అమాలీల కోర్కెలు అంగీకారం

కూలిరేట్లు హెచ్చింపు

ఆదవాని, మార్చి 18

ఆదవానిలో ఈ నెల 10 వ తేదీనుండి జరుగుచున్న అమాలీల సమ్మె, యిప్పుడితో విజయవంతంగా సమాప్తమైంది. అమాలీలు తమ కూలిరేట్లను అధికం చేయవలసిందిగా వర్తకులకు, ఫ్యాక్టరీ యజమానులకు తెలియచేసుకున్నా, వారు మొదట అంగీకరించలేదు. సమ్మె జరిగినతరువాత కార్మికుల కోర్కెలు అంగీకరించారు. యింకా 4, 5, 6, అంగళ్ళ వాళ్ళు మాత్రం ఇంకా అంగీకరించలేదు. అక్కడమాత్రం యింకా సమ్మె సాగుతోంది.

మైకా కార్మికులు పస్తులుంటున్నారు

సైదాపురం, మార్చి 17

నెల్లూరుజిల్లా సైదాపురం ఫిర్కాలో 12 రేషన్‌షాపు లున్నాయి. ఈ డిపోలలో మూడు వారాలనుండి సరిగా గింజలు లేవు. మైకాకార్మికులు వారం పొడుగునా పనిచేసి ఆదివారంనాడు రేషన్ డిపోకు పస్తే గింజలు లేవు అని తిప్పివేస్తున్నారు. షామైకా, పల్లిమిట్టగని, తెల్లబోడుగని, కాల్వగని, దేవరతిప్పగని, తోగిగని, సత్యకల్యాణి, ప్రభాకరమైకా ఈ 8 గనులవద్ద పనిచేసే 800 కుటుంబాలవారం రోజులనుండి గింజలు దొరక్క పస్తులుండ వలసి వస్తోంది. కొందరు పనిలోకి కూడ వెళ్ళలేకున్నారు. ఇందు విషయమై జిల్లా అధికారులకు తంతులద్వారా తెలియపరిచారు. అధికారులు వెంటనే పూనుకుని గనుల ప్రాంతాలకు రేషన్ ధాన్యం అందించాలని పి. వి. సుబ్బయ్యగారు వ్రాస్తున్నారు.

రైల్వే గ్రైన్ షాపుల్లో అక్రమాలు

బిట్రగుంట, మార్చి 12

బిట్రగుంట, నెల్లూరు, గూడూరు రైల్వే గ్రైన్ షాపుల్లో, తినుబడి వస్తువులు, బట్ట మొదలయినవి చాలకాలంనుండీ వుండడం లేదు. అందుచేత కార్మికులు చాల బాధలకు లోనవుతున్నారు. ఈ అధ్వాన్న పరిస్థితిని చక్కదిద్దవలెననీ, యిందుకు బాధ్యులను శిక్షించవలెననీ హెచ్చరిస్తూ, కార్మికులు బహిరంగసభ చేశారు. దీనికి బ్రాంచి ఉపాధ్యక్షులు గౌస్ మొహిద్దీన్‌గారు అధ్యక్షత వహించారు.

ప్రభుత్వం బియ్యపుకోటాను 12 ఔన్సులకు పెంచినప్పటికీ, బిట్రగుంటలో యిది ఆచరణలో జరగలేదు. దీనినికూడా పరిశీలించ వలెనని సభలో హెచ్చరించబడింది.

చుట్టల పనివారి మజూరీల హెచ్చింపు

రాజమండ్రి పొగాకువర్తకసంఘ అంగీకారం

రాజమండ్రి, మార్చి 18

రాజమండ్రి చుట్టలకార్మికులు, మజూరీలు యెక్కువ చేయాలంటూ సుమారు 1 నెల నుండీ ఆందోళన చేస్తున్నారు. దాని ఫలితంగా పొగాకు వర్తకసంఘంవారు, పైబాపవారిగా వెయ్యి 1 కి, యీ క్రింది విధంగా మజూరీలు యెక్కువచేశారు.

ఇదివరకు 1-4-0, 1-8-0 యిచ్చిన పైబాకు యిప్పుడు 1-10-0 యిచ్చుటకు, 1-10-0 యిచ్చినదానికి 1-14-0 ఇచ్చుటకు, 1-12-0 యిచ్చినదానికి 2-1-0 ఇచ్చుటకు, 2-0-0 యిచ్చినదానికి 2-5-0 యిచ్చుటకు అంగీకరించబడింది. ఈ అదనపు రేట్లు 17-3-47 నుండి అమలు జరుగుతాయి.

నేషనల్ కంపెనీ వాగ్దాన భంగం

పుగాకు కార్మికులసమ్మె!

చిలకలూరిపేట, మార్చి 21

చిలకలూరిపేట నేషనల్ కంపెనీలో 1000 మంది కార్మికులు 2 రోజులు సమ్మె చేసిన పిదప మానేజరు మిగరా కంపెనీలలోపాటు ఫ్రింజకు 0-15-0; చేంబర్ పుమన్ 1-0-0; మగవారికి 1-1-0 యిస్తామని ఏ కార్మికులను పనిలోనుంచి తొలగించమని వాగ్దానం యిచ్చారు.

సమ్మెట16-3-47 కార్మికులు పనిలో ప్రవేశించారు 11-3-47న మానేజరు తన వాగ్దానాన్ని భగ్నంచేసి, ఎక్కువకూలీ యివ్వమని తను వాగ్దానం చేయలేదని చెప్పుతూ, మునపటి వాళ్ళనే, మొదట 70 మందిని పనిలోనుంచి తీసివేశారు. దీనికి నిరసనగా 20-3-47 ఉదయంనుంచి 1000 మంది కార్మికులు సమ్మె చేస్తున్నారు.

కార్మికుల కనీసకోర్కెలు యివి:

(1) మానేజరు వాగ్దానంప్రకారం కూలీ యివ్వాలి.

(2) పనిలోనుంచి అనవసరంగా తీసివేసిన 70 మందిని తిరిగి పనిలోకిచేర్చుకోవాలి.

లింగగిరి పరగణాలో నైజాం పోలీసు దురంతాలు

కృష్ణాజిల్లా రైతుసంఘాధ్యక్షుని తీవ్ర ఖండన

లింగగిరి, మార్చి 21

కృష్ణాజిల్లా రైతుసంఘాధ్యక్షుడు అనుమర్లపూడి సీతారామారావుగారు యిలా ప్రకటిస్తున్నారు:

27-2-47 పత్రికలో లింగగిరి పరగణా కాంగ్రెసు నాయకుడు కట్టా సుబ్బయ్యగారు వివరంగా ప్రకటన యిచ్చారు. తెలంగాణా సబింస్పెక్టర్ హిట్లరు, హుజూరు నగర్ పోలీసు అమీను గురుదయాళ్‌సింగ్, నైజాం దురంతాలుగాక బ్రిటిషులో కూడా హింసాకృత్యాలు సాగించారు. యీ వివరాలు 19-3-47 లో ప్రజాశక్తి సంపాదకీయంలోను, పాయపల్లి దశరథ రామయ్యగారి ప్రకటనలోను విపులంగా వ్రాశారు. నైజాం పోలీసులకు మునగాల హెడ్ కానిస్టేబులు నెం. 419 తోడుగావటం, చట్టవిరుద్ధంగా అమరవరం మునసబు దగ్గరవుండి ఇండ్లు సోదా చేయించుట, గృహస్థులను కొట్టుట, అరెస్టుచేయుట క్షమింపదగిన చర్యలుకావు.

మద్రాసు ప్రభుత్వంకు ప్రారంభంనుండి వినతులు చేయబడినవి. యీనాడు యీ రెండు పరగణాల ప్రజల, ధన, మాన, ప్రాణాలు హామీలేక, భయభ్రాంతులు గావలసిన స్థితి వచ్చింది. వెంటనే మద్రాసు ప్రభుత్వం నైజాం ప్రభుత్వంతో సంప్రదించి, యీ దురంతాలు అరికట్టాలి. యీ దురంతాలకు కారకుడైన పోలీసు అమీను గురుదయాళ్‌సింగును నైజాం ప్రభుత్వం ద్వారా శిక్షింపచేయాలి. మునగాల పోలీస్ స్టేషన్ హెడ్ నెం. 419 అనువారం మున పనును విచారించి వారిపైచర్య తీసుకోవాలి.

రెండు పరగణాల ప్రజలు జాగరూకులై యుండాలి. మామూలు పౌరసత్వహక్కుల రక్షణకొరకుకూడా ఐక్యతతో నిలబడవలసిన స్థితి వచ్చింది. దీనిని గురించి చట్టవిరుద్ధంగా అక్రమ చర్యలకు దిగే నైజాం పోలీసులకు, వారికి మద్దతు నిచ్చే బారిష్టారులకు ప్రజలే బుద్ధి గరపాలి. లేకుంటే ధన, మాన, ప్రాణాలు, రామరాజుమీద పీటలొట్టు చంద మౌతాయి.

నూతనమంత్రివర్గం ఉపాధ్యాయుల కోర్కెలను పునరాలోచించాలి

అర్ధాకలితో ఉపాధ్యాయుడు చదువుయెడ శ్రద్ధవహించక విద్యావిధానం దెబ్బతింటోంది

బెజవాడ, మార్చి 24

ప్రకాశం మంత్రివర్గ హయాంలో ఉపాధ్యాయ లోకానికి తీరని అన్యాయం జరిగింది. "అడగనిదే అమ్మ అయినా పెట్టదు" అను లోకోక్తి ననుసరించి కాంగ్రెసు మంత్రులు అధికారంలోకి వచ్చినప్పటినుండి మా కష్టాలను మహజర్లు, డెప్యుటేషన్లు, టెలిగ్రాంలు సభలు, తీర్మానాలద్వారా వారికి విన్నవించుకొన్నాము. ఉపాధ్యాయుల కనీస వేతనం రు 50 లు అయినా వుండాలనీ, ఇతర ఉద్యోగులతోపాటు అలవెన్సులు, బోనసులు ఇప్పించమని ప్రాధేయపడ్డాం. కాని ప్రకాశం మంత్రివర్గం ముందు మా ఆందోళన అరణ్యరోదన మయింది.

ప్రస్తుతం అధికారం స్వీకరించిన నూతన మంత్రివర్గం, స్వల్పవేతనాలతో ఉపాధ్యాయులు పొందుతున్న దుర్భరకష్టాలను, వేదనను దృష్టిలో వుంచుకొని రివైజ్‌డు స్కేలులో ఉపాధ్యాయులకు జరిగినద్రోహాన్ని గుర్తించి వారికి న్యాయం కలుగజేయడానికి పూనుకోవలెననీ, ఉపాధ్యాయుడు అర్ధాకలితో మాడుతూంటే విద్యావిధానం దెబ్బతింటుందనీ, నూతన మంత్రివర్గం వారికి తమతమ కోర్కెలను తెలియజేస్తూ ఉపాధ్యాయ సంఘాలు మెమోరాండములు అందజేయాలనీ కోరుతూ ఒక ఉపాధ్యాయుడు వ్రాస్తున్నారు.

వాసిలి

ఆత్మకూరుతాలూకా ప్రాథమికోపాధ్యాయ యూనియన్ యాజమాన్యంక్రింద చాల ప్రదేశాలలో మద్రాసు రాష్ట్ర ఉపాధ్యాయ దినము జరుపబడింది.

ఉపాధ్యాయుల న్యాయమగు కోర్కెలను కాంగ్రెసు మంత్రులు నిరాకరించుట శోచనీయమనియు, సౌత్ ఇండియన్ టీచర్సు గిల్డు ఆదేశానుసారం ఉపాధ్యాయులందరూ తమ కోర్కెల నెరవేర్పుకొఱకు ఐకమత్యముతో ప్రత్యేక పోరాటానికి ఆయత్తము కావలెననియు పై సమావేశాలలో తీర్మానాలు చేశారు.

విర్ధూనగరం టీచర్ల సస్పెన్షన్ రద్దుచేయాలి

పాలకొల్లు, మార్చి [illegible]

పాలకొల్లు మ్యునిసిపల్ ఎలిమెంటరీ టీచర్సు యూనియనుయొక్క జనరల్ బాడీ సమావేశము మ్యునిసిపల్ గరల్సు హైస్కూలు ఎలిమెంటరీ స్కూలులో యీరోజు జరిగినది. యీ దిగువ తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడినది.

రేషను కార్డులు వ్రాయలేదనే కారణంచేత యిరవైఒక్కమంది ఉపాధ్యాయ సోదరులను సస్పెండుచేసిన విర్ధూనగర్ మ్యునిసిపల్ కమీషనరు చర్యను యీ యూనియను గర్హించుచున్నారు. వెంటనేవారిపై జారీచేయబడిన సస్పెన్షను ఆర్డరును రద్దుచేయవలసినదిగాను, రేషనుకార్డులు వ్రాయమని ఉపాధ్యాయులను నిర్బంధింపబడ కుండునట్లును తగుచర్యతీసికోవలసినదని మద్రాసు ప్రభుత్వమువారిని యీ యూనియను వారు కోరుచున్నారు.

నరసరావుపేట

నరసరావుపేట ఉపాధ్యాయులు [illegible] అధ్యక్షతను సమావేశమై నరసరావుపేట ఉపాధ్యాయులందరు తాలూకా ఉపాధ్యాయుల సంఘంలో చేరవలెననియు, తమ సెంటరు మండి తాలూకా అసోసియేషన్‌కు అనుబంధము సభ్యులను పంపవలెననియు రాష్ట్రంలో చెలరేగిన ఉపాధ్యాయుల ఆందోళనను ప్రభుత్వం గమనించి ఉపాధ్యాయుల న్యాయమగు కోర్కెలను కాంగ్రెసు మంత్రులు నెరవేర్చాలనీ తీర్మానాలు చేశారు.

కర్నూలు

దక్షిణభారత ఉపాధ్యాయసంఘ ఆదేశానుసారం అఖిల మద్రాసు ఉపాధ్యాయ దినం కర్నూలులో జరుపబడింది.

ఉపాధ్యాయుల కోర్కెలను బలపరుస్తూ పలువురు కాంగ్రెసు ప్రముఖులు మాట్లాడేరు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గిరిరావుగారు ప్రస్తుత విద్యావిధానంలో పూర్తిమార్పు అవసరమనీ, ఉపాధ్యాయులు తమ కనీస కోర్కెలను నెరవేర్చుకునేందుకు సమ్మె చేయుట ధర్మమేనని వివరించారు.

విజయనగరం

మార్చి 16 వ తేదీన విశాఖజిల్లా సంఘీక ఉపాధ్యాయ మహాసభ విజయనగరంలో శ్రీ కందాళ పర్వేశ్వరశాస్త్రి బి. ఎ. బి. ఎల్. గారి అధ్యక్షతను జరిగింది.

జాతీయ భాషలకు, అధ్యాపకులకు సముచిత స్థానం పాఠశాలలో ఈనాడు లేదనియు ఆంగ్ల బిరుదులులేని పండితులు, ఆంధ్ర పండితులను అనాదరణతో చూచుట శోచనీయమనియు తీర్మానించిరి.

సింగిల్ టీచర్ల ఇక్కట్లు

నర్సాపురం, మార్చి 16

పాఠశాలలోని తరగతుల కన్నింటికీ ఒకే ఉపాధ్యాయుడు పాఠాలు గరుపవలసి వుంటుంది.

స్కూలుకురాని పిల్లలను కూడా ఉపాధ్యాయుడే వెళ్ళి తీసుకురావాలి. స్కూల్లో పిల్లల హాజరు క్రమముగా లేనియెడల ఉపాధ్యాయుడు సంజాయిషీ చెప్పుకోవలయునని నిర్ణయంవుంది. స్కూలుకురాని పిల్లల కొరకు తిరగడం; 5 తరగతుల పిల్లలకు క్లాసులవారిగా ఒకే ఉపాధ్యాయుడు పాఠాలు చెప్పడం యేవిధంగానూసాధ్యపడదు. అంచే విద్యావిధానం దెబ్బతింటూంది.

ప్రభుత్వంవారు సింగిల్‌టీచర్ల కష్టాలు గమనించి సింగిల్ టీచర్‌స్కూళ్ళను రద్దుచేసి ప్రతి పాఠశాలకు ఇద్దరకు తక్కువ లేకుండా ఉపాధ్యాయులను నియమించే యేర్పాట్లు చేయాలని బి. వి. గోపాలరావుగారు వ్రాస్తున్నారు.

తమిళనాడులో కార్మికోద్యమంపై కుట్ర

తమిళనాడులో ట్రేడ్‌యూనియన్ ఉద్యమంలో పనిచేసే నాయకులు, వర్కర్లను ఎంతమందిని మద్రాసు ప్రభుత్వం అరెస్టు చేసిందో వివరంగా ఈ క్రింద యిస్తున్నాం. ఈ క్రింది సంఖ్యలవల్ల మిల్లుయజమానులు, ప్రభుత్వం కలిసి ఆచరణలో ట్రేడ్‌యూనియను ఉద్యమాన్ని విచ్ఛిన్నించడానికి ఏవిధంగా కుట్రలు పన్నుతున్నారో పాఠకులకు బోధపడుతుంది.

ఇప్పటివరకూ 2000 పైగా కార్మికనాయకులను, వర్కర్లను విచారణలేకుండా డిటెన్ చేయడం, కేసులు బనాయించి జైలుకానాలో ఉంచడం చేశారు.

ప్రధాని ప్రకాశంగారు తిండి కొరకు పోరాడే కార్మికుల తరపున నిలబడడానికి బదులు కార్మికుల రక్తాన్ని పీల్చే తెల్ల యజమానులకు అండగా నిలిచి, కార్మిక పోరాటాలను పద్ధతిగా మిలిటరీ పోలీసు సాయంతో అణుస్తున్నారు.

కాని ఎట్లాంటికఠినమైన నిర్బంధవిధానమూ కార్మిక ఉద్యమాన్ని నాశనం చేయలేదు. ఇది చరిత్ర నేర్పిన గుణపాఠం.

స్వాతంత్ర్యప్రియులంతా — ప్రజాస్వామిక వాదులంతా ఒక్క గొంతుకతో ప్రకాశం మంత్రివర్గం కార్మికవర్గంమీద జరిపే దాడిని కాండను తీవ్రంగా ఖండించాలి. మంత్రివర్గం తన వైఖరి మార్చుకొని కార్మికసంఘ నాయకులను విడుదలచేసేవరకు ఆందోళన చేయాలి.

(1)	ఆర్డినెన్సుక్రింద డిటెన్షన్	75
(2)	మధుర కుట్రకేసు	103
(3)	కోయంబత్తూరు మర్డర్ కేసు	12
(4)	కోయంబత్తూరు 'కొట్లాట' కేసు	132
(5)	కోయంబత్తూరు ఇతర కేసులు	110
(6)	గోల్డెన్‌రాక్ 'రైటింగు' కేసు	262
(7)	దక్షిణభారత రైల్వేసమ్మె	1200
(8)	విక్రమసింగపురం మర్డర్ కేసు	17
(9)	విక్రమసింగపురం రైటింగు కేసు	105
(10)	మధుర రైటింగు కేసు	70
(11)	సీలంమేగ్ని సైట్సు కేసు	25
	9 వారంట్లతో మొత్తం	2,20

పైగా ఈ క్రింది వారిమీద అరెస్టువారంట్లున్నాయి.

(1) పి. జీవానందం మద్రాసు లేబరు యూనియన్ అధ్యక్షుడు.

(2) ఎ. యస్. కె. అయ్యంగార్, అధ్యక్షుడు మద్రాసు హార్బరు వర్కర్సు యూనియన్.

(3) కె. దండాయుధం-విక్రమసింగపురం టెక్స్‌టైల్ లేబరు యూనియన్

(4) యమ్. కళ్యాణసుందరం యస్. ఐ. ఆర్. లేబరు యూనియన్ అధ్యక్షుడు, అఖిల భారత రైల్వే ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు

(5) పరమేశ్వరన్, సహాయకార్యదర్శి. ఆటోమొబైల్ వర్కర్సు యూనియన్, మద్రాసు

(6) కె. యస్. పార్థసారథి ప్రధాన కార్యదర్శి - తమిళనాడు చేనేత పారిశ్రామిక సంఘం (పీపుల్స్‌ఏజ్ నుండి)

ఉపాధ్యాయులకు రైతుల అండ

రైతుసంఘ తీర్మానాలు

బెజవాడ, మార్చి 15

బెజవాడ తాలూకా రైతుసంఘ సాధారణ సభ్యుల సమావేశం బెజవాడలో ఫిబ్రవరి 28 వ తేదీన జరిగింది. ఈ సమావేశానికి 30 గ్రామాలనుంచి 46 మంది సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశములో గత సంవత్సరపు రిపోర్టు అంగీకరించబడింది.

ప్రజారక్షణ చట్టమును రద్దుచేసి ప్రజాసేవకులను విడుదల చేయాలనీ, జమీందారీ రైత్వారీ విధానాలను ఎట్టి నష్టపరిహారము లేకుండా వెంటనే రద్దుచేయాలనీ, ప్రభుత్వం తీసుకురాబోయే యెస్టేటులాండు రివిన్యూబిల్లులోని లోపములను సవరించవలసినదిగానూ, ధాన్యానికి కనీసధరలు నిర్ణయించాలనీ, జీవితావసర వస్తువులు కంట్రోలు రేటుకు ప్రజలకు ప్రభుత్వం అందజేయాలనీ, ఉపాధ్యాయుల కోర్కెలను ప్రభుత్వం వెంటనే తీర్చాలనీ సభలో తీర్మానించారు.

నూతన సంవత్సరానికి ప్రెసిడెంటుగా సూర్యదేవర గోపాలరావుగారిని, వైస్‌ప్రెసిడెంటుగా ప్రత్తి శీతారామయ్యగారిని కార్యదర్శిగా అన్నే దలపతిరావుగారిని సహాయ కార్యదర్శిగా చిగురుపాటి బుచ్చిరామయ్య గారిని, మరి 7 గురిని కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

పోలీసు దౌర్జన్యాలను అరికట్టాలి

చల్లపల్లి, మార్చి 17

దివి తాలూకా కొత్తపాలెం గ్రామ రైతుసంఘ సాధారణ సభ్యుల సమావేశం 12 వ తేదీన జరిగింది. ధాన్యానికి 164 సోసులు బస్తా పుట్టివద్ద రు 11 లు ధర నిర్ణయించాలనీ, రైతుకు కావలసిన వ్యవసాయ పరికరాలు, ఎరువులు ఇతర జీవితావసర వస్తువులను కంట్రోలు ధరలకు ప్రభుత్వమే అందించాలనీ సభలో తీర్మానించారు.

ఇంకా 'ప్రజా రక్షణ' చట్టం వెంటనే రద్దుచేసి అరెస్టు చేయబడిన నాయకులనందరినీ వదలిపెట్టాలనీ, రాష్ట్రంలో రైతులపై జరుపబడుతున్న పోలీసు దౌర్జన్యాలను అరికట్టాలనీ ప్రభుత్వాన్నికోరుతూతీర్మానించారు.

మంచినీటికొరకు గ్రామస్థుల అగచాట్లు

దేశపాత్రునిపాలెం, మార్చి 15

అనకాపల్లి తాలూకా, దేశపాత్రునిపాలెం గ్రామంలో గవర్నమెంటువారిచే త్రవ్వబడిన మంచినీటి బావులు లేవందువల్ల, గ్రామస్థులచే త్రవ్వబడి యిప్పుడున్న నూతులు సుమారు నాలుగు సంవత్సరాలనుండి వేసవి రాకముందే నీరుఎండిపోవుటవల్లనూ ప్రజలకు మైళ్ళ దూరము మంచినీటికై పోవలసిన దుస్థితి కలిగినది.

జిల్లాబోర్డు, ప్రభుత్వం కనికరించి బోరింగు బావులు త్రవ్వించి గ్రామస్థులకు మంచినీటి సౌకర్యాలు కలుగజేయాలని గ్రామకమిటీ ప్రెసిడెంటు పి. యల్. అప్పారావుగారు వ్రాస్తున్నారు.

గ్రామోద్యోగుల ప్రజా హింస

రాజమండ్రి, మార్చి 17

తూర్పుగోదావరిజిల్లా రైతుసంఘ కార్యదర్శి బి. వి. కృష్ణారావుగారిలా వ్రాస్తున్నారు:

రాజమండ్రి తాలూకా కాతేరు గ్రామంలో మునసబు, కరణాలు పేదరైతులకు రేషన్ కార్డు లివ్వకుండా హింసిస్తున్నారు. ఆహార కమిటీ తమ స్వాధీనంలోకి రాలేదనే కక్షతో వ్యతిరేకులకు రేషన్ కార్డులను యిచ్చుట లేదు. చాల మందికి తుంటో, అరకుంటో పొలమున్నా అందులో మిర్చి, పొగాకు మొదలైన వ్యాపారపంటలు మాత్రంవేస్తారు. వీరందరికీ తిండిగింజలు లేకపోయినా వ్యవసాయ దారులనే మిషతో మునసబు రేషన్ కార్డులు యివ్వనంటున్నాడు. పేదలు గింజలు లేక ఆకలిబాధతో అలమటించి పోతున్నారు. పై అధికారులు కలుగచేసికొని గత సంవత్సరం కార్డు లిచ్చినవారందరికీ తిరిగి కార్డులు యివ్వాలి. పెత్తనంకోసం ప్రజలను బాధిస్తున్న గ్రామోద్యోగులపై చర్య తీసికోవాలి.

కొత్త సహకార సంఘాలలో ప్రజలకిచ్చిన హామీలగతి

ఈ సంఘాలకు ధాన్య సేకరణే ప్రధానకార్యం

రైతుల అవసరాలు తీర్చడం ప్రధానంకాదట

కొడాలి, మార్చి 22

దివితాలూకా కొడాలి ఉత్పత్తి కొనుగోలుదార్ల సహకారసంఘ ఉపాధ్యక్షులు కంచర్ల వెంకటేశ్వర్లుగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

గత డిశంబరు మద్రాసులో రాష్ట్ర కాంగ్రెసు కమిటీ ప్రధాని ప్రకాశంగారితో కొత్త సహకార సంఘాలనుగూర్చి తమ సూచనలను చెప్పినప్పుడు నేనుకూడా అక్కడే వున్నాను. ప్రకాశంగారు సందేహాలను నివృత్తిచేస్తూ, ప్రజలకు కావలసిన జీవితావసర వస్తువులన్నియు యీ సొసైటీద్వారానే పంచబడతాయనీ, ఇతరులకు ఇదివరకువున్న లైసెన్సు లన్నియు రద్దు చేయబడతాయనీ వాగ్దానం చేశారు. 30-11-46 వ తేదీన అసిస్టెంటు కమీషనరుగారు, గొట్టిపాటి బ్రహ్మయ్యగారు కొడాలి గ్రామం వచ్చారు. కమీషనరుగారు ఇప్పుడున్న డీలర్సును రద్దుచేసి కంట్రోలు వస్తువులన్నీ సొసైటీలకే ఇస్తామని చెప్పారు. కాని మేము ఈ వాగ్దానాలవల్ల లాభంలేదనీ, లోగడ ఆహారకమిటీల ద్వారానే కంట్రోలు వస్తువులన్నీ పంపకం చేస్తామని చెప్పినా ఆచరణలో రెండుమూడు వస్తువులు మినహా ఏమీ ఇవ్వలేదు. దొంగ వ్యాపారం మామూలుగానే సాగుతూ యీ కమిటీలవల్ల గ్రామాలలో తగాదాలుమాత్రం ఎక్కువయ్యాయని చెప్పాం. కమీషనరుగారు లోగడవలె జరుగదనీ, వెంటనే డీలర్సును రద్దుచేసి లైసెన్సులన్నీ సొసైటీలకే ఇస్తామని చెప్పారు. ఆ మాటలు నమ్మి మేము ప్రజలలో ప్రచారంచేసి సొసైటీని రిజిష్టరు చేయించగలిగాం. సొసైటీ రిజిష్టరు అయి 2 నెలలయింది. ఇప్పటికీ కంట్రోలు వస్తువులు కాని, లైసెన్సులుకాని రాలేదు. అన్ని సొసైటీలు ఇదేవిధంగా ఉన్నాయి. సుమారు వారం రోజులనుండి బందరు, బెజవాడ ఆఫీసర్ల చుట్టూ తిరగ్గా తిరగ్గా ఇప్పుడు కొబ్బరి నూనె మాత్రం తాత్కాలికంగా 34 డబ్బాలు తీసుకు రాగలిగాం. ఈ వారం రోజులు ఆఫీసర్ల చుట్టూ తిరుగగా తేలిన అంశం ఏమంటే వర్తకుల దగ్గరనుండి సరుకును ఇప్పించుటకు కలెక్టరుగారికికూడ అధికారం లేదనీ, వర్తకుల ఇష్టంపైనే ఆధారపడాలనీ అధికారులు చెప్పారు. సొసైటీలు చేయవలసిన ప్రధాన కార్యం ధాన్యసేకరణ అనీ మిగతావి నెమ్మదిగా చూడవచ్చనీ చెప్పారు.

ఇది ఇలా వుండగా 7-3-47 వ తేదీన లోగడ కొడాలి ఏరియాలో కొన్న ధాన్యం ఏయే మిల్లులో ఎంత ధాన్యంగాను, బియ్యముగాను ఉన్నదీ లెక్కలతోసహా యిచ్చిరి. మీ సొసైటీ దానిని తీసుకొని మలబారుకు సొసైటీయే రవాణా చేయునట్లుగా 9-3-47 వ తేదీన జిల్లా సప్లయి ఆఫీసునుండి పర్మిట్లు వచ్చినవి. తర్వాత మిల్లర్సు ఏమిచేశారో గాని సొసైటీల పర్మిట్లు రద్దుచేసి మిల్లర్సుకే పర్మిట్లిచ్చినట్లు మరలసర్క్యులరు వచ్చింది. ఈ విధంగా మిల్లర్సుకే ఇచ్చుటవలన ఒక్క మా సొసైటీకే సుమారు రు 5000 ల లాభం పోయింది. 18-3-47 వ తేదీన ప్రెసిడెంట్ల కార్యదర్శుల సమావేశం కోసం బందరు వెళ్ళి బందరు డి. యస్. ఓ. గారిని నేను ఈ విషయమై అడిగాను. అందుపై వారు "మీరు వారి మిల్లులో వున్న బియ్యము తీసుకోడానికి మీరేమి కష్టపడ్డారు? వారు కష్టపడి కొనబడి చేశారు కనుక వారికే లాభము ముట్టవలెనని చెప్పిరి.

ముందుగా సంఘాలకు పర్మిట్లు ఇవ్వడం మిల్లర్సును భయపెట్టుటకు మాత్రమేనని చెప్పారు.

కంట్రోలువస్తువులు నెమ్మదిగా వస్తాయనీ ముందుగా తగినంత డబ్బు ప్రోగుచేయండనీ ప్రొక్యూర్‌మెంటు వెంటనే జరగాలనీ అది అన్నిటికంటె ప్రధానమని చెప్పారు.

పై విషయాలపై, నా వ్యాఖ్యానం అనవసరం. పాఠకులే వూహించండి. ఒక వారము రోజులలోనే సొసైటీలకు యిచ్చిన పర్మిట్లు రద్దుచేసి మిల్లర్సుకు పర్మిట్లు యిచ్చుటలో, అంతరార్థమేమిటి? రైతు కంట్రోలు ధరకు తన ధాన్యమును ఒక్క సొసైటీలకే అమ్మాలనీ, కొనేటప్పుడు యితర కంట్రోలు వస్తు విక్రయాదారుల లైసెన్సులను రద్దుచేసి సొసైటీలకు మాత్రమే పర్మిట్లు యివ్వక పోడానికి కారణమేమిటి? సొసైటీలు గవర్నమెంటుయొక్క ప్రొక్యూరింగు ఏజంట్లుగా మాత్రమే ఉపయోగపడాలనీ, మిగతా రైతు సాధకబాధకాలతో ప్రభుత్వానికి పనిలేదనీ యిందువల్ల తేలుతోంది.

లోగడ ప్రకాశంగారు, ఆఫీసర్లు యిచ్చిన వాగ్దానాలు ఏమైనాయి? (ప్రజల జీవితావసర వస్తువులనన్నిటిని సొసైటీల ద్వారానే కంట్రోలు ధరలకు అందజేస్తేనే రైతులు కూడ కంట్రోలు ధరలకు తమ ధాన్యం సొసైటీలకు యిస్తారు. కనుక ప్రొక్యూరుమెంటు జరుగవలెనంటే వెంటనే రైతులకు యిప్పుడు అవసరమైన ఉలవలు, యినుము వగయిరాలను సొసైటీలకు యిప్పించాలి. ఇంతేకాక, గవర్నమెంటువారు నిర్ణయించిన ధాన్యపు ధరలు చాల తక్కువయని ఒక ప్రక్క ఆందోళన చేస్తుండగా నిర్ణయించిన రేట్లముందే మిల్లుకు మైలుకంటేఎక్కువదూరాన రైలుస్టేషను వున్నప్పుడు బస్తాకు 8 పైసలు చొప్పున తగ్గించి రైతుకు యివ్వవలెననడం చాలా అన్యాయం కనుక గవర్నమెంటువారేమిల్లువగ్గరనుండి అయినఖర్చును భరించాలి. సొసైటీల డైరక్టర్లు అందరు వెంటనే ప్రజల జీవితావసరవస్తువులు సొసైటీలద్వారా పంపకము జరుగాలనీ, సర్కారు వారే మిల్లునుండి అయిన బాడుగలు వగైరా ఖర్చును భరించాలెననీ లేకపోతే ప్రొక్యూర్మెంటు సాధ్యంకాదనీ తీర్మానాలద్వారా ప్రభుత్వానికి తెలియజేసి ఐక్యతతో దీన్ని సాధించాలి. ప్రజలంతా కూడా పైవిధముగా ఆందోళనచేయాలని మనవి చేయుచున్నాము.

మంగళగిరి మాష్టర్ వీవర్ల ఎత్తులు

అత్మకూరు, మార్చి 19

46 వ సంవత్సరం ఫిబ్రవరిలో మంగళగిరి ఫిర్కాకు కార్డుల పంపకం జరిగింది. అప్పుడు చేనేత కాంగ్రెసువారు దొంగకార్డులు కొన్నిట్ని విపరీతమైన లాభాలు తీయుచున్నారు. ఈ మాష్టరువీవర్లు 47 వ సంవ మగ్గముల లిస్టు తయారుచేయుటకు ఆటంకం కలిగిస్తున్నారు. పైగా ఇప్పుడు వున్న పాత కార్డులమీది తెల్లకాగితం అతికించి జరుపుకో వచ్చునని చెప్పుతున్నారు.

ఇదివరకు వున్న దొంగకార్డులు పోతవని మనకు విపరీతమైన లాభాలు రావని ఇటువంటి ఆటంకములు కలిగిస్తున్నారు. ఉదాహరణకు అత్మకూరు గ్రామంలో సుమారు 10 కార్డులు అదనంగా కలవని తెలుస్తున్నది. ఈ విధంగా మంగళగిరి ఫిర్కాలో చాలా అదనపు కార్డులు కలవు. కనుక వెంటనే కొత్తలిస్టు తయారుచేసి దొంగ కార్డులను రద్దు చేయవలయునని గుంటూరుజిల్లా టెక్స్‌టైల్ ఆఫీసరుగారిని అత్మకూరు గ్రామ చేనేతసంఘ అధ్యక్షుడు చిట్టేల ప్రకాశరావు గారు కోరుచున్నారు.

అమలాపురం తాలూకా చేనేతసంఘ తీర్మానాలు

ముమ్మిడివరం, మార్చి 15

అమలాపురం తాలూకా చేనేతసంఘ కార్యవర్గ సమావేశం, గంటా సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతన సమావేశమైంది. గ్రామ కమిటీ అంగీకరించిన మగ్గాలకు నూలుకోటా యివ్వవలెననీ, బోగసు మగ్గాల విషయమై అధికారులు తగిన విచారణ జరపాలనీ, ముమ్మిడివరం క్యాంపులో మెమోరాండం యిస్తే, జి. ఏ టి. పి. గారు తగినశ్రద్ధ చూపకపోవుటను చింతిస్తూ, మద్రాసు ప్రభుత్వం అమలు జరిపిన ఆర్డినెన్సుకు అసమ్మతి తెలియజేస్తూ తీర్మానాలు చేయబడ్డవి.

తిప్పనగుంటలో

26-3-47 రాత్రి 9 గంటలకు గన్నవరం తాలూకా తిప్పనగుంటలో ఉమామహేశ్వర రావు దళంవారిచే సీతారామరాజు బుర్రకథ ఉంటుంది.

భారత పరిశ్రమలకు ప్రభుత్వ రక్షణ

కేంద్రప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి [illegible]

భారతదేశంలోని కొన్ని ప్రధాన పరిశ్రమలకు యివ్వవలసిన రక్షణలపై [illegible] చేసిన సలహాల మీద ప్రభుత్వం [illegible] యాలను నేడు గెజెట్‌లో ప్రకటించింది.

ఉక్కు: దీనికి 1924 నుండీ [illegible] రక్షణ యిస్తూంది. ఏవో కొన్ని [illegible] వుత్పత్తికి మాత్రం రక్షణ వుంది. [illegible] పరిశ్రమకు రక్షణ సౌకర్యాలు [illegible] రెవెన్యూ సుంకాలు చేయడానికి [illegible] నిర్ణయించింది. ఆ పరిశ్రమలవారు [illegible] ప్రభుత్వాన్ని సుంకాల [illegible] చేయమని కోరవచ్చు.

కాగితము, పల్పుపరిశ్రమ: [illegible] కు 1925 నుండీ వున్న రక్షణ [illegible] రద్దుచేసి, రెవెన్యూ సుంకాల [illegible] సుంకాల పునర్నిర్ణయం జరపవలసి [illegible] ప్రభుత్వాన్ని పీసు ఎప్పుడేనా కోరవచ్చు.

అంటిమనీ: దీనికి ప్రభుత్వం [illegible] యిచ్చి దిగుమతులపై సన్న [illegible] హండ్రెడ్ వైట్‌కి రు. 80లు సుంకం [illegible] ఈ పరిశ్రమకు అవసరమైన ముడి [illegible] దిగుమతిమీద సన్న మాటికి 20 [illegible] వేస్తూ, సరుకు దిగుమతులపై ఇదివరకు [illegible] రివెన్యూ సన్న 30% ను రక్షణ [illegible] మార్చ నిర్ణయించారు.

అల్యూమినం: 1949 మార్చి వరకు రక్షణ, సబ్సిడీ యివ్వటానికి ప్రభుత్వం నిర్ణయించింది. విదేశాలనుండి దిగుమతి అయ్యే అల్యూమినం కడ్డీలు, రేకులు, మొదలగువాటిపై టన్నుకు రు 580 లు సుంకం వేస్తామన్నారు. ఈ దేశంలోని కంపెనీలు తమ సరుకును అమ్మవలసిన ధరలు నిర్ణయించి, ఉత్పత్తికయ్యే ఖర్చులు పరిపుష్టంచేస్తే సబ్సిడీ యిస్తామన్నారు.

పరిశుద్ధమైన లోహం యొక్క ఉత్పత్తికి సహాయపడుతూ, ఆధునిక యంత్రాలు స్థాపన చేయుటంలో ప్రభుత్వం సాయపడటానికి నిర్ణయించింది.

దీనిని గురించి ఇంకా వివరాలు సేకరించడానికి ప్రభుత్వం ఒక అధికార సభ్యుని నియమించడానికి నిర్ణయించింది.

కాస్టిక్ సోడా, బ్లీచింగ్ పౌడరు పరిశ్రమలు:

అమ్మిన సరుకుమీద హండ్రెడ్‌వెయిట్‌కు రు 2-0-0 లు కాస్టిక్ సోడాకు, రు 1-13-0 బ్లీచింగ్ పౌడరుకు (1946 అక్టోబరు 1 వరకు) సబ్సిడీ ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది. దిగుమతి సన్నతోసహా విదేశదిగుమతులు హండ్రెడ్ వెయిట్ కాస్టిక్ సోడా వెల రు 15-10-0 లు, బ్లీచింగ్ పౌడరు వెల రు 11-5-0 లు కంటె మించితే పరిశ్రమకు సబ్సిడీ ఇవ్వనక్కర్లేదనీ, తగ్గితే అవసరమైనంత ఇవ్వాలనీ ప్రభుత్వనిర్ణయం.

ఈ పరిశ్రమలలో అవసరమైన ఆధునిక యంత్ర సామగ్రిని సరఫరా విషయం ప్రభుత్వం ఆలోచనలో పెడుతుంది.

సైకిలు పరిశ్రమ: ఈ సంధికాలంలో ఈ పరిశ్రమకు రక్షణ ఇవ్వవలసిన అవసరాన్ని ప్రభుత్వం ఒప్పుకుంది. ఆ ఉద్దేశ్యంతోనే ఇంతవరకు సైకిళ్ళు, సైకిళ్ళ భాగాల దిగుమతులపై వేయబడే సుంకాలను రక్షణ సుంకాలుగా మార్పు చేస్తూంది.

కుట్టుయంత్రాలు: వీనిపై ఇంతవరకున్న సుంకాలను రక్షణ సుంకాలుగా మార్చారు. ఈ మార్పు 1949 మార్చి 31 వరకు చెల్లుతుంది.

కమ్యూనిస్టుపార్టీ నిధికి ఆంధ్ర ప్రజల కానుకలు

పార్టీకి నా కానుక

కృష్ణాజిల్లా కమ్యూనిస్టుకమిటి కార్యదర్శికి కామ్రేడ్,

నేను కమ్యూనిస్టుపార్టీలోచేరి సుమారు రెండు సంవత్సరాల ఆరుమాసాలవుతుంది. ఏడెనిమిదియేండ్ల నుండి దాగిఉన్న అజీర్తి జబ్బు మరి 9 మాసాలనుండి క్రుంగదీసింది. మరి 3 మాసాల నుండి తొట్టి వైద్యం మొదలు పెట్టుటవలన పార్టీకి - పార్టీ కామ్రేడ్సుకు దూరం అయ్యాను. ఇప్పటి వరకూ ఏమాత్రం నయంలేదు. చాలబాధలో ఉన్నాను. ఇట్టి పరిస్థితులలో కామ్రేడ్ మల్నాడి కోటయ్యద్వారా, మన పార్టీమీద ప్రభుత్వదాడి, ముఖ్యమైన కూలీ, రైతునాయకులను అరెస్టుచేయడం పార్టీఆఫీసులను సోదాచేయడం మొదలైన విషయాలు తెలిసినాయి. కాంగ్రెసు హయాంలో యిట్టి ఘోరనిర్బంధ విధానం అమలు జరుగుతున్నందుకు ఆశ్చర్యపోయాను.

ఇట్టిస్థితిలో పార్టీనిధికి కామ్రేడ్ నందయ్యగారు చేసిన విజ్ఞప్తికూడా నా చెవిని పడింది. ఆవేదనపడ్డాను. నేను ఇదివరకు బాకీఉన్న పార్టీరుసుం 8-12-0 పార్టీనిధికి నా కానుకగా 8-12-0 యీకామ్రేడ్ ద్వారా పంపుతున్నా. స్వీకరించండి. నేను బ్రతికి బయటపడి, నాఆరోగ్యంచక్కబడితే ప్రజా పార్టీలో శక్తికిమించి పనిచేయాలని ఉంది.

కార్మిక కర్షకపార్టీకి ఇవే నా విప్లవాభివందనాలు.

దాములూరు, 15—3—47. } అబ్బూరు వీరయ్య.

నందిగామ తాలూకాలో

అనిగండ్లపాడు	80 8 0
పెనుగంచిప్రోలు	22 13 0
కన్నెవీడు	40 0 0
వత్సవాయి	302 0 0
ముచ్చింతాల	70 0 0
గుమ్మడిదుర్రు	17 0 0
	532 13 0

పెండ్లికట్నం

చందాపురం గ్రామంలో చిరుమామిళ్ళ నాగభూషణంగారు తమ వివాహసందర్భంలో 10రూ విరాళంయిచ్చారు. వధువు 15రూపాయలు యిచ్చారు.

దివి తాలూకా

మొవ్వ	547 0 0
పేములమడ	64 0 0

విశాఖ జిల్లా

హార్బర్ కార్మికులు	16 0 0
ఇతర కార్మికులు	17 0 0
హార్బర్ బి. ఆర్. యస్. కార్మికులు	12 0 0
చిల్లర వసూళ్ళు	55 1 0
బందరు పట్టణంలో మరికొన్ని వసూళ్ళు	78 1 0

బ్రిటిష్ మిలిటరీ సన్నాహాలపై లేబరుసభ్యుల ఖండన

లండన్, మార్చి 23

బ్రిటిష్ లేబరు ప్రభుత్వ విధానంపట్ల లేబరు సభ్యుల అసంతృప్తి నానాటికీ పెరుగుతూంది. శాంతి సమయంలో కూడా నిర్బంధ సైన్యంలో చేరాలనే బిల్లు త్వరలో కామన్సులో రెండవసారి చర్చకు రాబోతూంది. ఈ బిల్లును ఖండిస్తూ 60 మందిలేబరు సభ్యులు ఒక సవరణను తేనిచ్చియుందారు. మొదటి మంత్రి బెవిన్ విదేశాంగ విధానాన్ని వ్యతిరేకిస్తున్న 40 మంది లేబరు సభ్యులూ, కలుపుకొని ఇప్పుడు మొత్తం వందమంది లేబరు సభ్యులు ప్రభుత్వ విధానాన్ని బహిరంగా ఖండించడానికి సిద్ధపడుతున్నట్లు తెలుస్తుంది. లిబరల్ సభ్యులుకూడా వీరితో కలవబోతున్నారు. ఈప్రాతికూల్యాన్ని అణచడానికి కఠిన చర్యలు తీసుకోవడం గురించి ప్రభుత్వం ఆలోచస్తున్నదట. రెండవసారి చర్చను వాయిదా వేయవచ్చునని కూడా అనుకుంటున్నారు.

రక్షణ విధానంపై సవరణను త్రోసివేశారు

మొన్న కామన్సుసభలో రక్షణ విధానంపై చర్చ జరిగింది. రక్షణ శాఖ మంత్రి ఏ. వి. అలెగ్జాండర్ మాట్లాడుతూ ఇండియా, పాలస్తీనా, ఈజిప్టు హాంగ్‌కాంగ్, మలయాల్లో బ్రిటిష్ సేనలింకా ఉండవలసిన అవసరం ఉందన్నాడు. అక్కడి సేనలను వెంటనే తగ్గించడంగాని, తొలగించడంగాని చేస్తే ఆదేశాలలో శాంతి భద్రతలకు పెద్దదెబ్బ తగులుతుందట. సేనల వివరాలను ప్రకటించడం బ్రిటిష్ రక్షణకుగాని, శాంతికి గాని శ్రేయస్కరం కాదన్నాడు.

ప్రభుత్వ విధానాన్ని ఖండిస్తూ 45 మంది లేబరు సభ్యులు ఒక సవరణ తీర్మానం దాఖలుచేశారు. కాని, కామన్సు సభాధ్యక్షుడు దానిని త్రోసిపుచ్చాడు.

తరువాత జరిగిన చర్చలో వీరిలో ప్రముఖులు తమ వ్యతిరేకతను వెల్లడిచేశారు.

జాన్ పాటన్ ఇలా అన్నాడు:

"జనాభా దామాషా ప్రకారం అమెరికాకన్నా రెండింతలు సేనను బ్రిటన్ సిద్ధంగా ఉంచదలుచుకుంటే, ఇదంతా రష్యాను దృష్టిలో పెట్టుకొనే చేస్తున్నామా అనిపిస్తుంది. పునర్నిర్మాణ కార్యక్రమంలో నిమగ్నమైన రష్యాను చూచిన వారెవ్వరూ, ఆదేశంవల్ల మనకే లాంటి ప్రమాదం ఉందనుకోరు.

"హాంగ్‌కాంగ్, మలయాల్లో అంత సైన్యం ఉంచడం దేనికి?"

ప్రస్తుత పారిశ్రామిక క్లిష్టస్థితిలో మరొక అరలక్షల కార్మికులు అవసరం కాబట్టి, సైనికసంఖ్యను తగ్గించాలని వ్యాట్ అన్నారు.

మరోయుద్ధానికి సన్నాహాలా?

జిలియకస్ అనే లేబరు ప్రముఖుడు మాట్లాడుతూ, పరి పదేళ్ళలో యుద్ధానికి కావలసిన సన్నాహాలన్నీ సాగించండి అని ప్రభుత్వం మిలటరీ నాయకులకు హామీ ఇచ్చినట్లనిపిస్తూంది, ఇది సహించరాని విషయం అని ఖండించాడు.

"మిత్రరాజ్య సమితిపట్ల విశ్వాసం ఉన్నట్లయితే, సోవియటు అమెరికాలతో సరిసమానంగా స్నేహాన్ని కాంక్షిస్తున్నట్లయితే ఈ మిలటరీ బందోబస్తు అర్థం లేదు.

"కాని సోవియటును వ్యతిరేంచి బ్రిటిష్ ప్రభుత్వం అమెరికాతోను మిలటరీ కూటమిని నిర్మిస్తూంది. ఇది చాలా ప్రమాదకరమైన పన్నాగం. అమెరికా డబ్బు, ప్లానులు సప్లయిచేస్తుంది. కాని, యుద్ధక్షేత్రాల్లో ఆహుతికావలసిన సైనికులను సప్లయి చేయవలసిన వంతు బ్రిటనుకే అప్పగిస్తుంది" అని ఖండించాడు.

తమకు నచ్చని ప్రభుత్వాలేర్పడితే అమెరికా ఒప్పదట

వాషింగ్టన్: మార్చి. 22

ట్రూమన్ ప్రకటనపై అమెరికా శాసనసభ విదేశవ్యవహార ఉపసంఘం ఎదుట చర్చ జరిగింది.

"టర్కీపై మరొకదేశం (సోవియటును ఉద్దేశించి) ఒత్తిడితెస్తూంది. టర్కీ విషయంలో అమెరికా జోక్యం కలిగించుకోడానికి ముఖ్యకారణం ఇదే" అని ప్రభుత్వం తరఫున ఆకిసన్ తన రిపోర్టును సాగించాడు.

ట్రూమన్ ప్రకటన మిత్రరాజ్య సమితిని త్రోసిరాజనడంలేదా అన్న ప్రశ్నకతను ఇలా జవాబు చెప్పాడు:

"మన కర్తవ్యం అని గుర్తించి చేయవలసిన పనులకు మిత్రరాజ్యసమితి ఆటంకం కాకూడదు. శాంతికి భంగకరమైన సమస్యలన్నీ మిత్రరాజ్యసమితి ఎదుటికి పోవచ్చును. అంతమాత్రంచేత ఒక ప్రభుత్వం మరొక ప్రభుత్వంయొక్క సహాయాన్ని అడుగకూడదని ఎక్కడా లేదు."

ఇరాక్, ఇరాన్, సాదీ అరేబియా, మొదలయిన దేశాల్లో, అమెరికాకు ఇష్టం లేని ప్రభుత్వాలేర్పడడానికి మరె ప్రభుత్వమైనా తోడ్పడితే అమెరికా ఏమిచేస్తుంది అన్న ప్రశ్నకు ఈ దురాక్రమణవాది ఇలా జవాబు చెప్పాడు:

"ఆయాదేశాల ప్రజలకిష్టంలేని ప్రభుత్వాలను వారిపై రుద్దడానికి ప్రయత్నిస్తే అది మిత్రరాజ్య ప్రణాళికకు విరుద్ధమైన చర్యగా అమెరికా భావిస్తుంది." ఇతని దృష్టిలో అమెరికా ఇష్టమే ఆయాదేశాల ప్రజల ఇష్టమన్నమాట.

"గ్రీసు, టర్కీల్లో కమ్యూనిస్టుల నాయకత్వక కింద ప్రభుత్వాలేర్పడడం అమెరికా శ్రేయస్సుకు భంగం అనే అభిప్రాయమేకదా ఈ ప్రతిపాదనకు ముఖ్య కారణం?" అని ఒకరు అడిగారు.

"మీరన్నది నిజం." అని ఆకిసన్ జవాబు చెప్పాడు.

"పసిఫిక్కు రంగంలోనూ చైనాలోనూ కూడా కమ్యూనిస్టు ప్రాబల్యంగల ప్రభుత్వాలేర్పడడం అమెరికా శ్రేయస్సుకు భంగమా?" అనిమరొక ప్రశ్న.

"నిజమే. అలాఏర్పడటం మనకంత అనుకూలమైనది కాద"ని ఆకిసన్ జవాబు.

గ్రీసు, టర్కీలకు అమెరికా సహాయంపై మిత్రరాజ్యసమితి అజమాయిషీ ఉండాలని ఏలాంటి సవరణా కూడదు అని ఆ సమితిపట్ల అమెరికా ప్రభుత్వ తృణీకారభావాన్ని సుస్పష్టం చేశాడు.

జర్మనీ రాజ్యాంగ నిర్మాణం

మాలొటావ్, బెవిన్ల సూచనలు

మాస్కో, మార్చి 22

జర్మనీలో తాత్కాలిక ప్రభుత్వనిర్మాణాన్ని గురించి సోవియటు విదేశాంగ మంత్రి మాలొటోవ్ ఈవేళ దిగువ ప్రణాళికను సూచించాడు:

1. రాజ్యాంగయంత్రం ప్రజాతంత్రయుతంగా ఉండాలి. ప్రభుత్వ నిర్వాహణ సంస్థలను వయోజన వోటింగు ద్వారా నిర్మించాలి.

2. రాష్ట్ర శాసనసభలను రద్దుచేసి హిట్లరు కేంద్రనియంతృత్వ ప్రభుత్వాన్ని నెలకొల్పాడు. ఆవిధానాన్ని రద్దుచేయాలి. రాష్ట్ర శాసనసభలను నెలకొల్పాలి. రెండు శాసనసభలుగల పార్లమెంటును స్థాపించాలి.

3. తాత్కాలిక కేంద్ర ప్రభుత్వాన్ని స్థాపించాలి. జర్మనీ రాజకీయ, ఆర్థిక ఐక్యతను యిది నిర్మించాలి. మిత్రరాజ్యాలపట్ల జర్మనీ బాధ్యతలను ప్రభుత్వము నిర్వహించాలి.

ఈ కేంద్ర ప్రభుత్వం ఏర్పడాలంటే పోట్సుడం నిర్ణయాలననుసరించి అఖిల జర్మనీ ఆర్థిక, పారిశ్రామిక, రవాణా, విదేశ వర్తకశాఖలను నిర్మించాలి.

ప్రజాపక్షాల, స్వతంత్ర ట్రేడుయూనియన్ల, ఇతర నాజీ వ్యతిరేకసంస్థల, ప్రత్యేక రాష్ట్రాల ప్రతినిధుల సహకారముతో తాత్కాలిక ముసాయిదారాజ్యాంగ ప్రణాళికను తయారుచేయమని కంట్రోలు కౌన్సిలును ఆజ్ఞాపించాలి. ఈ తాత్కాలిక రాజ్యాంగాన్ననుసరించి ఎన్నికలు జరిపించాలి. ఆపైని తాత్కాలిక ప్రభుత్వాన్ని నిర్మించాలి.

జర్మనీ మిలిటరీ దురాక్రమణతత్వాన్ని సమూలంగా నిర్మూలించడం, జర్మనీ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడం దీని ముఖ్యకర్తవ్యాలుగా నిర్ణయించాలి.

శాశ్వత రాజ్యాంగ ప్రణాళికను జర్మన్ ప్రజలు ఆమోదించాలి.

జర్మనీ రాజ్యాంగాన్ని వివరిస్తూ మాలొటావ్ ఇలా అన్నాడు:

"జర్మనీని ఏకైక ప్రజాతంత్ర రాజ్యంగా నిర్మించాలి. జర్మనీకంతటికీ ఒకే పార్లమెంటు ఉండాలి. అది రెండు శాసనసభలతోకూడి ఉండాలి. జర్మనీ కంతటికీ ఒకే కేంద్రప్రభుత్వం ఉండాలి. వివిధ రాష్ట్రాల రాజ్యాంగహక్కులకు రక్షణ ఉండాలి.

"జర్మన్ రిపబ్లిక్కు అధ్యక్షుడిని పార్లమెంటే ఎన్నుకోవాలి.

"పార్లమెంటు తయారుచేసినరాజ్యాంగము దేశమంతటా అమలు జరగాలి. రాష్ట్రాల్లో రాష్ట్రశాసనసభలు తయారుచేసే రాజ్యాంగం ఉంటుంది.

"ఈ రెండు రాజ్యాంగాలూ ప్రజాతంత్రయుతంగానూ, జర్మనీ ఏకైక ప్రజాతంత్ర రాజ్యంగా స్థిరపడడానికి తోడ్పడేవిగానూ ఉండాలి.

"దేశమంతటా ప్రజాపక్షాలూ, ట్రేడ్ యూనియన్లూ, ఇతర ప్రజాతంత్ర సంస్థలూ అభివృద్ధి పొందడానికి రెండు రాజ్యాంగాలూ తోడ్పడాలి. వాక్పత్రికా స్వాతంత్ర్యాలు మొదలైన పౌర సత్వాలకు ఈరెండూ హామీ ఇవ్వాలి.

"అఖిల జర్మనీ పార్లమెంటులోని రెండు శాసనసభలూ, రాష్ట్రశాసనసభలూ నేరుగా ఎన్నుకోబడాలి. సమానవోటింగు హక్కుతో, దామాషా పద్ధతి ప్రకారం వోటింగు జరగాలి.

స్థానిక పరిపాలనా సంస్థలు కూడా ఈ ప్రకారంగానే ఎన్నుకోబడాలి.

బెవిన్ ప్లాను

మొన్నటి సమావేశంలో జర్మన్ రాజ్యాంగనిర్మాణసభ గురించి బెవిన్ ఒక ప్లాను సూచించాడు.

రెండు శాసనసభలుగల పార్లమెంటు ఉండాలని అతనూ సూచించాడు. కాని, ఒకమాత్రమే ప్రజలచేత ఎన్నుకోబడాలట. రెండవది రాష్ట్రశాసనసభా ప్రతినిధుల సంస్థగా ఉండాలట. రాజ్యాంగానికి సంబంధించిన విషయాల్లో రెండవ సభకు వీటో అధికారం ఉండాలట. అంటే ఎప్పటికప్పుడు ప్రతిష్టంభన తెచ్చి పెట్టవచ్చునన్నమాట.

కేంద్రప్రభుత్వ అధికారాలనూ, రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలనూ కేటాయించాలట. అవసరమైనంత రాజకీయ, ఆర్థిక ఐక్యతను నెలకొల్పడానికి మాత్రమే కేంద్ర ప్రభుత్వానికి అధికారాలుండాలి. మిగతా అధికారాలన్నీ రాష్ట్రాలకే ఉండాలి.

జర్మన్ దురాక్రమణతత్వ నిర్మూలన గురించీ, ప్రజాపక్షాల ట్రేడుయూనియన్ల అభివృద్ధిని గురించీ ఒక్కమాట లేదు.

ఫ్రాన్సులో ప్రతిష్టంభన తప్పింది

ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో ప్రతిష్టంభన హానికరమని కమ్యూనిస్టుల నిర్ణయం

పారిస్: మార్చి. 22

ఫ్రెంచి మంత్రివర్గ ప్రతిష్టంభనను గురించి చర్చించడానికి సోషలిస్టుపార్టీ జనరల్ కౌన్సిల్ నిన్న సమావేశమైంది. "ఇండో-చైనాలో త్వరలో యుద్ధవిరమణ ఒడంబడిక కుదుర్చుకోవాలి. వీట్‌నామ్ నాయకులతో తిరిగి సంప్రతింపులు ప్రారంభించాలి." అని ఈ సమావేశం ఒక తీర్మానం చేసింది.

"ప్రజలు ఎన్నుకున్న ప్రధానమైన పార్టీల్లో ఏ ఒక్కదానికి వ్యతిరేకంగా మిగతావి ముఠాలుకట్టకూడదు. అలాంటి ముఠాల్లో సోషలిస్టుపార్టీ చేరకూడదు." అని మరొక ముఖ్య తీర్మానంకూడా చేసింది. దీని అర్థం కమ్యూనిస్టులులేని మంత్రివర్గంలో సోషలిస్టుపార్టీ చేరదని.

కమ్యూనిస్టులు లేని మంత్రివర్గంలో కాథలిక్కుపార్టీ చేరకూడదని. గత వారం జరిగిన ఆ పార్టీమహాసభ కూడ తీర్మానించింది.

ఇండో-చైనాలో అనుసరింపవలసిన విధానాన్ని గురించి కమ్యూనిస్టుపార్టీ నాయకుడయిన థోరేతో సంప్రతింపులు జరిపాడు. ఫ్రాన్సు అధ్యక్షుడయిన విన్సెంటు ఆరియోల్ కాథలికుపార్టీ నాయకులతో సంప్రతించాడు.

ఈ సంప్రతింపుల ఫలితంగా, ఇండోచైనాకు వెళ్ళే కొత్త హైకమీషనరుకు ఇచ్చే ఉత్తరువులపై కమ్యూనిస్టులతో సహా ప్రభుత్వపక్ష ప్రముఖులు సంతకాలు పెట్టడానికి ఒడంబడిక కుదిరింది. అంటే వీట్‌నామ్‌పట్ల ఫ్రెంచివైఖరిలో ఇక ముఖ్యమైన మార్పులు కలుగుతాయన్నిమాట.

కమ్యూనిస్టుపార్టీ నిర్ణయము

మంత్రివర్గం పరిస్థితిని గురించి చర్చించడానికి కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం సమావేశమయింది. ప్రస్తుత రాజకీయ, ఆర్థిక క్లిష్టపరిస్థితుల్లో ఫ్రాన్సులో మంత్రివర్గం ప్రతిష్టంభన ఏర్పడడం శ్రేయస్కరం కాదని ఫ్రెంచీ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం నిశ్చయించింది. అందువల్ల వీట్-నామ్ పట్ల ప్రభుత్వం తన విధానం మార్చుకొనేలా ఒత్తిడి తేడానికే నిశ్చయించుకుంది. మంత్రివర్గంలోని కమ్యూనిస్టులు మాత్రం రాజీనామా ఇవ్వకూడదని, పార్టీ కార్యవర్గం నిర్ణయించింది. శాసనసభలో కమ్యూనిస్టులు మాత్రం వోటు చేయరాదని నిశ్చయించింది.

దీని ఫలితంగా, ఈవేళ శాసనసభ తనపై విశ్వాసతీర్మానాన్ని కమ్యూనిస్టు శాసనసభ్యులు బలపరచకపోతే మంత్రివర్గం రాజీనామాను దాఖలుచేయాలి అన్న నిర్ణయాన్ని ప్రధాని రెమాడియర్ మార్చుకున్నాడు.

రాడికల్‌పార్టీ వైఖరి

రాడికల్‌పార్టీలోని అభివృద్ధినిరోధక నాయకవర్గం, కమ్యూనిస్టులను మంత్రివర్గంలో లేకుండా చేయాలన్న ఉద్దేశంతో ఏమైనాసరే ప్రతిష్టంభన తెచ్చిపెట్టాలను కున్నారు. ఆపార్టీ కౌన్సిల్ సమావేశంలో తనపార్టీవారు మంత్రివర్గంలో నుండి రాజీనామా ఇవ్వాలన్న తీర్మానానికి 28 మంది మాత్రమే అనుకూలంగా వోటు చేశారు. డీగాల్ అనుచరుడయిన గియాకోబి మొదలైనవారు దీనిని బలపరిచారు. 26 మంది వ్యతిరేకంగా వోటు చేశారు.

అసెంబ్లీలో వోటింగు

ఈవేళ అసెంబ్లీ సమావేశం జరిగింది. ఇండోచైనా వ్యవహారాలకు 854 కోట్ల 30 లక్షల ఫ్రాంకులు కావాలిఅన్న ప్రభుత్వ ప్రతిపాదన వోటుకు పెట్టబడింది. ఈప్రతిపాదననే తనపట్ల విశ్వాస తీర్మానంగా పరిగణిస్తానని ప్రధాని రెమాడియర్ ప్రకటించాడు.

కమ్యూనిస్టు సభ్యులూ, మరికొంత మంది వలసదేశ ప్రతినిధులూ వోటింగులో పాల్గొనలేదు. మిగిలిన 411 మంది ప్రభుత్వ ప్రతిపాదనను బలపరిచారు.

వోటింగు సమయంలో కమ్యూనిస్టు పార్టీ వైఖరిని వివరిస్తూ అసెంబ్లీపార్టీ నాయకుడు డుక్లస్ ఇలా అన్నాడు. "మంత్రివర్గం చీలిపోకుండా ఉండడం కోసం మేము రాజీకి ఒప్పుకున్నాము. మామంత్రులు రాజీనామా ఇవ్వకూడదనుకున్నాం. ప్రస్తుత పరిస్థితుల్లో సంయుక్త మంత్రివర్గంకన్నా మరొకలాంటి ప్రభుత్వానికి ఫ్రాన్సులో అవకాశంలేదు.

"మాస్కో సమావేశంలో, రూర్ బొగ్గును గురించి ఫ్రెంచి జాతీయ వాంఛలను బ్రిటన్, అమెరికాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈసందర్భంలో మంత్రివర్గం ఐక్యతతో బిడాల్‌ను బలపరచ వలసిన అవసరంఉంది."

రాడికల్‌నాయకుల వైఖరిమార్పు

ఈవోటింగు అనంతరం రాడికల్ పార్టీ నాయకులు తోకముడిచారు. తమ మంత్రులు రాజీనామాఇవ్వాలన్న తీర్మానాన్ని తమవారే చాలామంది వ్యతిరేకించారు. పైగా, సోషలిస్టు, కాథలిక్కు పార్టీకౌన్సిళ్ళనిర్ణయాలు తెలుసుకున్నారు. ఇక రాజీనామా ఇవ్వటంవల్ల తమపాచిక పారదని గ్రహించి, రాజీనామా ఇవ్వకూడదని నిశ్చయించుకున్నారు.

ప్రజాశక్తి చందా

సంవత్సరం చందా	రు. 24—0—0
విడిపత్రిక	0—1—0
వారపత్రిక సం॥ చందా	9—0—0
వారపత్రిక	0—3—0

Edited, Printed & Published by Katragadda Rajagopala Rao at the Prajasakti Press, Mogalrajapuram, Bezwada.

END OF ISSUE